Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
PRAJA TELEVISION
The People's Favour
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 167 | హైదరాబాద్ | మంగళవారం 24 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

## ఖతార్, ఇరాక్‌లోని యూఎస్ సైనిక స్థావరాలపై ఆరు క్షిపణులు.. సమర్థంగా ఎదుర్కొన్న రక్షణ వ్యవస్థ

- గగనతలాన్ని మూసివేసిన ఖతార్, కువైత్.. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు
- అమెరికా మాపై ఎన్ని క్షిపణులు వేసిందో.. మేం కూడా అన్నే వేశాం: ఇరాన్
- ఖతార్‌కు ముందే సమాచారం.. ఇరాన్‌పై కొనసాగిన ఇజ్రాయెల్ దాడులు
- 15 జెట్లు, 6 ఎయిర్‌బేస్‌ల ధ్వంసం.. ఐఆర్‌జీసీ హెడ్‌క్వార్టర్స్‌పైనా క్షిపణులు
- పదుల సంఖ్యలో గార్డుల దుర్మరణం!.. ఫోర్డో సహా అణుకేంద్రాలపై దాడులు
- నేడోరేపో ఫోర్డో వద్ద గ్రౌండ్ ఆపరేషన్?.. క్షిపణి దాడిలో బద్ధలైన ఎవిన్ జైలు
- ఇరాన్ రాజకీయ ఖైదీలకు విముక్తి కల్పించాం: ఐడీఎఫ్
- ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు.. టెల్‌అవీవ్ శివార్లను తాకిన బాలిస్టిక్ క్షిపణులు

తమ అణు కేంద్రాలపై బీ2 బాంబర్లతో విరుచుకుపడ్డ అమెరికాపై ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న ఇరాన్.. సోమవారం రాత్రి ప్రతీకార దాడులను ప్రారంభించింది. ఖతార్, ఇరాక్‌లోని అమెరికా బేస్‌లపై ఆరు క్షిపణులతో దాడులు జరిపింది. పశ్చిమాసియాలో అమెరికా మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలు వెనువెంటనే స్పందించి, ఇరాన్ దాడులను సమర్థంగా అడ్డుకున్నా.. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెనువెంటనే ఖతార్‌తోపాటు.. బ్రహ్రెయిన్, కువైత్, ఇరాక్‌లోని గగనతల వ్యవస్థలను అమెరికా యాక్టివేట్ చేసింది.

2లో





# భారాస హయాంలో నిధులివ్వకుండానే పనులు

## పెండింగ్ పనుల విలువ 1.75లక్షల కోట్లు

- వీటన్నింటినీ మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తుంది
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

బడ్జెట్ వినియోగంలో పారదర్శకత తీసుకురావడంతోపాటు కేటాయింపులకు తగ్గట్లుగా నిధులను ఖర్చు చేసేలా... అన్ని శాఖల్లో అవసరమైన మార్పులు తీసుకొస్తున్నట్లు ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. భారాస

- మిగతా 2వ పేజీలో



## నకచర్లపై ఎందాకైనా

# కొట్లాడతాం

## తెలంగాణ వాటా జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోం

- ఈ నెల 30లోగా కాళేశ్వరం కమిషన్‌కు పూర్తి ఆధారాలు
- నవంబరు 9లోగా అన్ని కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలు
- చౌటుప్పల్-సంగారెడ్డి వరకు ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం ఎలైన్‌మెంట్‌కు ఆమోదం
- ప్రభుత్వ సలహాదారుగా డాక్టర్ నోరి దత్తాత్రేయుడు
- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

ఏపీ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ఎంతవరకైనా పోరాడాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. గోదావరిలో తెలంగాణ వాటా జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకునేది లేదని స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్లపై ఇప్పటివరకు జరిగిన పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి జులై మొదటి వారంలో సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సుమారు 5 గంటలకు పైగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి విలేకరులకు వెల్లడించారు. "గోదావరి బేసిన్ జలాల్లో 400 టీఎంసీలను కృష్ణాలోకి మళ్లించడాన్ని 2016లోనే ఎపెక్స్ కమిటీలో

- మిగతా 2వ పేజీలో



# మేడిగడ్డకు ఒక నీతి? సుంకిశాలకు ఇంకో నీతా?

## ప్రభుత్వానికి హరీశ్‌రావు ప్రశ్న

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

మేడిగడ్డకు చిన్న మరమ్మతులు చేసి నీళ్లను ఎత్తిపోసే అవకాశమున్నా భారాసను బద్నామ్ చేయాలనే ఎజెండాతో ముందుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. సుంకిశాల విషయంలో మాత్రం తమ లోపాలు ఎక్కడ బయట పడతాయోనని గుట్టుచప్పుడు కాకుండా మరమ్మతులు మొదలుపెట్టిందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. "సుంకిశాల మీద నిపుణుల కమిటీ, విజిలెన్స్ విచారణ ఉండదు. జ్యుడిషియల్ కమిషన్ వేయరు. ఎన్డీఎస్‌ఏ రిపోర్ట్ అడగరు. అదే మేడిగడ్డలో రెండు పియర్స్ కుంగితే మాత్రం ఇవన్నీ ఉంటాయి. మేడిగడ్డకు ఒక నీతి? సుంకిశాలకు ఇంకో నీతా? మేడిగడ్డలో మరమ్మతులు చేయడానికి నిర్మాణ సంస్థ సిద్ధమని చెప్పినా రాజకీయ స్వార్థంతో తెలంగాణ ప్రయోజనాలను పక్కకు పెట్టడం కాంగ్రెస్ మార్కు పాలనకు నిదర్శనం. ఏడాదిన్నర పాలనలో అన్ని సంక్షేమ పథకాలు బందయ్యాయి. సన్నాలకు బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్యాస్ సిలిండర్

- మిగతా 2వ పేజీలో



# క్రీడా హబ్‌గా తెలంగాణ

## మంత్రి వాకిటి శ్రీహరి

### ఎల్బీ స్టేడియంలో 'ఒలింపిక్ డే రన్'

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా మార్చడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. యువత అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా మెరుగైన క్రీడా పాలసీని తీసుకురానున్నట్లు వెల్లడించారు. 39వ ఎడిషన్ 'ఒలింపిక్ డే రన్'ను హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ క్రీడల సలహాదారు జితేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలదేవి తదితరులు పాల్గొన్నారు. మొదట క్రీడా జ్యోతులు వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.."క్రీడా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బడ్జెట్‌లో

- మిగతా 2వ పేజీలో



# అవయవదానానికి మాజీ భర్త అనుమతి అవసరం లేదు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

అవయవదానానికి మహిళ ముందుకొచ్చిన సందర్భాల్లో..ఆమె మాజీ భర్త అనుమతి అవసరంలేదని హైకోర్టు స్పష్టం చేసింది. ఆయన అంగీకార లేఖ కోసం పట్టుపట్టవద్దని ఆసుపత్రి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసింది. కాలేయ సమస్యతో ఇబ్బందిపడుతున్న తండ్రికి అవయవ దానం చేసేందుకు తాను ముందుకొచ్చినప్పటికీ, భర్త అంగీకార లేఖ సమర్పించాలంటూ స్టార్ ఆసుపత్రి యాజమాన్యం పట్టుపట్టడాన్ని సవాలు చేస్తూ ఓ మహిళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.శరత్ సోమవారం విచారణ చేపట్టారు. పిటిషనర్

- మిగతా 2వ పేజీలో




# రుణమాఫీ పూర్తిగా అమలుచేయలేదు

## తెలంగాణ గ్రామీణ బ్యాంకులో 15 వేల మంది రైతులకు మాఫీ కాలేదు

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపణలు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రకటించిన రూ.2 లక్షల చొప్పున పంట రుణమాఫీ హామీ ఇప్పటికీ పూర్తిగా అమలవలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఉదాహరణకు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో సుమారు 15 వేల మంది అర్హులైన రైతుల రుణాలు మాఫీ కాకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని చాటుతోందని అన్నారు. సోమవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో

- మిగతా 2వ పేజీలో

# అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

- ఇజ్రాయెల్‌లో రష్యన్ మాట్లాడే వాళ్లు ..న్నారు.. అందుకే తటస్థంగా ఉన్నాం
- తనను కలిసిన ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చితో రష్యా అధినేత పుతిన్
- విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం.. భారతీయులకు ప్రభుత్వం జాగ్రత్తలు

**టెల్‌అవీవ్/టెహ్రాన్, జూన్ 23:**

సైరన్లు మోగాయి. ఖతార్, కువైత్‌లు తమ గగనతలాన్ని మూసివేశాయి. ఖతార్‌లోని అల్-ఉదైద్‌లో ఉన్న అమెరికా బేస్(గల్ఫ్‌లోనే అమెరికాకు చెందిన అతిపెద్ద ఎయిర్‌వేస్)ను తమ క్షిపణులు తాకినట్లు ఇరాన్ సైన్యం ప్రకటించింది. తమ ఆపరేషన్‌కు 'ద బ్లెస్సింగ్ ఆఫ్ విక్టరీ'గా నామకరణం చేసినట్లు తెలిపింది. "ఇరాన్‌పై అమెరికా ఎన్ని బాంబులు వేసిందో.. అంతే సంఖ్యలో మేము అమెరికా బేస్‌లపై క్షిపణులను ప్రయోగించాం" అంటూ ఓ ప్రకటన చేసింది. ఈ దాడులపై ఖతార్‌కు ముందుగానే సమాచారం అందించామని వివరించింది.

అయితే.. వైట్‌హౌస్ వర్గాలు తమ గగనతల రక్షణ వ్యవస్థలు ఇరాన్ క్షిపణులను సమర్థంగా ఎదుర్కొన్నట్లు తెలిపాయి. ఇరాన్ నుంచి మధ్య, దీర్ఘశ్రేణి క్షిపణులు వచ్చినట్లు నిర్ధారించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సిచ్యువేషన్ రూమ్ నుంచి పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు వివరించాయి. కాగా.. ఖతార్, ఇరాక్‌తోపాటు.. బహ్రెయిన్, కువైత్‌లోని అమెరికా బేస్‌లపైనా దాడులు జరిగినట్లు ఇరాన్, ఇజ్రాయెల్ మీడియాలు నివేదించాయి. ఇరాన్ దాడులపై ఖతార్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్‌కు తగిన గుణపాఠం చెబుతామని ప్రకటించింది. ఈ దాడులను సౌదీ అరేబియా ఖండించింది. కాగా.. దోహాలోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. వీలైనంతగా ఇళ్లలోనే ఉండాలని సూచించింది. ఖతార్‌లోని భారతీయ రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని కోరింది. ఇటు కేరళ నుంచి ఖతార్ బయలుదేరిన విమానాలను వెనక్కి రప్పించినట్లు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. ఖతార్‌లో గగనతలాన్ని మూసివేసినందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. (అటు సోమవారం ఉదయం నుంచి ఇరాన్‌పై ఇజ్రాయెల్ తన దాడులను కొనసాగించింది. ఈ దాడుల్లో ఇరాన్ వాయుసేనకు తీవ్రంగా నష్టం వాటిల్లగా.. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్(ఐఆర్‌జీసీ) ప్రధాన కార్యాలయంపై జరిపిన దాడుల్లో పలువురు గార్డ్స్ మృతిచెందారు. ఫోర్డో అణుకేంద్రానికి దారితీసే మార్గాలను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస(ఐడీఎఫ్) ధ్వంసం చేసింది. రాజకీయ ఖైదీలు, విదేశీయులను నిర్బంధించే టెహ్రాన్‌లోని ఎవిన్ జైలును ఇజ్రాయెల్ డ్రోన్లు బద్ధలు కొట్టగా.. అందులో బందీలుగా ఉన్న వారికి స్వేచ్ఛను ప్రసాదించినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ తన ప్రతీకారదాడులను కొనసాగించగా.. టెల్‌అవీవ్ శివార్లలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. అటు ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చి రష్యా అధినేత పుతిన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తాము యుద్ధంలో జోక్యం కల్పించుకోకపోవడానికి కారణాలను పుతిన్ వివరించారు.

ఐడీఎఫ్ వాయుసేన 50కి పైగా యుద్ధ విమానాలతో సోమవారం ఉదయం నుంచి పలు దఫాలుగా ఇరాన్‌లోని తబ్రీజ్, మహ్రాబాద్, షాహిద్ బేహస్తి, మష్హద్, హమేదాన్, డెజ్ఫూల్ ఎయిర్‌బేసలను టార్గెట్‌గా చేసుకుంది. ఈ విమానాశ్రయాలు టెహ్రాన్‌తోపాటు.. తూర్పు, పశ్చిమ, మధ్య ఇరాన్‌లో ఉన్నాయి. ఈ దాడుల్లో 15 యుద్ధ విమానాలు, ఒక హెలికాప్టర్ ధ్వంసమైనట్లు ఐడీఎఫ్ పేర్కొంది. అందుకు సంబంధించిన వీడియో ఫుటేజీని మీడియాకు విడుదల చేసింది. ధ్వంసమైన విమానాల్లో ఎఫ్-14 ట్యామ్‌కామ్, ఎఫ్-5తోపాటు.. ఒక ఇంధన సరఫరా జెట్(కేసీ-707) ఉన్నట్లు వివరించింది. గడిచిన 10 రోజుల్లో తాము జరిపిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 30 యుద్ధ విమానాలు, ఎనిమిది హెలికాప్టర్లు(ఏహెచ్-1జే) ధ్వంసమైనట్లు వెల్లడించింది. "ఇక ఇరాన్ యుద్ధ విమానాలు గాల్లోకి ఎగిరే అవకాశం లేకుండా రన్‌వేలు, హ్యాంగర్లు, ఇతర వనరులను నష్టపరిచాం" అని ఐడీఎఫ్ ఓ ప్రకటనలో తెలిపింది.

### అణు కేంద్రాలపై దాడుల పరంపర

అమెరికా బాంబర్లు విరుచుకుపడిన ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాల వద్ద ఐడీఎఫ్ సోమవారం దాడులు జరిపింది. ఫోర్డో అణు కేంద్రం వద్ద రహదారి వ్యవస్థను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. ఇక్కడ సైనికులతో కూడిన ఓ వాహనాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు వివరించింది. "ఇకపై ఫోర్డోలోకి ఏ వాహనం వెళ్లదు..! లోపల ఉన్న వాహనాలు బయటకు రావు" అని ప్రకటించింది. నతాంజ్, ఇస్ఫహాన్‌పైనా దాడులు జరిగినట్లు ఇరాన్ మీడియా పేర్కొంది. అయితే.. ఫోర్డో వద్ద ఇజ్రాయెల్ భూతల దాడులతో గ్రౌండ్ ఆపరేషన్‌ను నిర్వహించనున్నట్లు సమాచారం. అమెరికా దాడుల్లో రియాక్టర్లు, సెంట్రీఫ్యూజ్‌లకు నష్టం వాటిల్లకపోవొచ్చనే అభిప్రాయాలను అంతర్జాతీయ విశ్లేషకులు వెల్లడించడంతో.. క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగి, పని పూర్తిచేయాలని నెతన్యాహు సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి అమెరికా ఈ దాడిలో పాలుపంచుకోకుండా ఉండి ఉంటే.. ఇజ్రాయెల్ సోమవారమే గ్రౌండ్ ఆపరేషన్‌కు వ్యూహాలు సిద్ధం చేసుకున్నట్లు 'యెదిహొూత్ అహ్రునోత్' వార్తాసంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. కాగా.. అమెరికా దాడులతో ఫోర్డో అణు కేంద్రానికి భారీ నష్టం వాటిల్లినట్లు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ(ఐఏఈఏ) చీఫ్ రాఫెల్ గ్రాసీ వ్యాఖ్యానించారు.

### ఎవిన్ జైలు ఖైదీలకు విముక్తి

టెహ్రాన్‌లోని ఎవిన్ జైలు గోడలను బద్ధలు కొట్టినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. అందుకు సంబంధించిన ఫుటేజీని, తమ క్షిపణులు, డ్రోన్లు ప్రధాన ద్వారం, ఇతర మార్గాలను ధ్వంసం చేసిన వీడియోలను మీడియాకు అందజేసింది. 1971లో నిర్మితమైన ఈ జైలు అప్పటి పాలకుడు మహమ్మద్ రజా షా పహ్లావీ కఠిన శిక్షలకు వినియోగించేవారు. 1979 నుంచి ఇస్లామిక్ రివల్యూషన్ పాలకులు ఈ జైలును రాజకీయ ఖైదీలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పేవారు, విదేశీయులను నిర్బంధించేందుకు వినియోగించడం మొదలుపెట్టారు. ఈ జైలులో కేవలం ఐఆర్‌జీసీ గార్డులకు మాత్రమే అనుమతి ఉంటుంది. మిలటరీ అధికారులు, పోలీసులకు ఎలాంటి అధికారం ఉండదు. సుప్రీంలీడర్ కనుసన్నల్లో ఈ జైలులో ఖైదీలను చిత్ర హింసలకు గురిచేస్తారని చెబుతుంటారు. ఆ జైలులోని ఖైదీలకు స్వేచ్ఛను ప్రసాదించినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది.

### టెల్‌అవీవ్‌పై కొనసాగిన దాడులు

ఇజ్రాయెల్‌పై ఇరాన్ తన ప్రతీకారదాడుల్ని కొనసాగిస్తోంది. సోమవారం తెల్లవారుజాము నుంచి 15 బాలిస్టిక్ క్షిపణులు, పలు సూసైడ్ డ్రోన్లను ప్రయోగించింది. గోలన్‌బీచ్, సెలోన్, గోఫ్రాబీచ్, కుర్సీబీచ్, పెబుల్స్, కినార్‌బీచ్, దుగా, దుగిట్, సుసితాబీచ్, వైల్డ్ హొటల్‌పై క్షిపణులు/డ్రోన్లు పడ్డట్లు ఇజ్రాయెల్ అధికారులు ప్రకటించారు. లాచిష్, గలీలి, గోలన్‌లో నష్టం నమోదైనట్లు ఐడీఎఫ్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ డఫెరిన్ చెప్పారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. ఇప్పటి వరకు యుద్ధంలో మరణించిన పౌరుల సంఖ్య 24గా ఉన్నట్లు వివరించారు. కాగా.. ఇరాన్ ప్రయోగించిన ఓ డ్రోన్(షహీద్-101) జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో పడినట్లు అక్కడి వార్తాసంస్థలు తెలిపాయి.

### టెహ్రాన్‌లో భారీ బీభత్సం

అణుకేంద్రాలపై అమెరికా బాంబర్ల విధ్వంసం నుంచి ఇరాన్ తేరుకునేలోపే.. ఇజ్రాయెల్ వైమానిక దాడులను కొనసాగించడంతో సోమవారం టెహ్రాన్‌లో భారీ విధ్వంసం కనిపించింది. ఐఆర్‌జీసీ హెడ్‌క్వార్టర్స్‌పై క్షిపణులు, డ్రోన్లతో జరిపిన దాడుల్లో పదుల సంఖ్యలో గార్డులు మృతిచెందినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. అయితే.. ఐడీఎఫ్ మాత్రం ప్రాణనష్టం వంద వరకు ఉండొచ్చని పేర్కొంది. టెహ్రాన్‌లో భారీ దాడులు జరిగాయని, నగరం అంతటా ఆకాశంలో పొగలు ఎగిసిపడ్డట్లు రాయిటర్స్ పేర్కొంది. కరాజ్‌లోనూ ప్రభుత్వ, అంతర్గత భద్రత, కమ్యూనికేషన్ల కార్యాలయాలు, కెర్మన్షాలో రాడార్ కేంద్రం ధ్వంసమైనట్లు తెలిపింది. కాగా.. ఈ యుద్ధంలో ఇప్పటి వరకు 950 మంది ఇరానీలు మరణించినట్లు, 3,450 మంది గాయపడ్డట్లు మానవ హక్కుల సంఘాలు పేర్కొన్నాయి.

### ఇజ్రాయెల్‌లో మావాళ్లున్నారు: పుతిన్

ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సోమవారం ఉదయం మాస్కోలో రష్యా అధినేత పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం, అమెరికా దాడులపై ఆయన పుతిన్‌కు వివరించారు. రష్యా ఎల్లప్పుడూ ఇరాన్ వెంటే ఉంటుందని తాము భావిస్తున్నామన్నారు. అయితే.. రష్యాలో జరుగుతున్న అంతర్జాతీయ ఆర్థిక సదస్సులో పుతిన్ మాట్లాడుతూ.. ఈ యుద్ధంలో రష్యా తటస్థంగా ఉండటానికి కారణాలను వివరించారు. "ఇజ్రాయెల్‌లో 20 లక్షల మంది పౌరులు రష్యా భాషను మాట్లాడుతారు. ఎక్కువ మంది రష్యా భాషను మాట్లాడే దేశాల్లో ఇజ్రాయెల్ ఒకటి. అందుకే.. ఇరాన్‌ను కాపాడేందుకు మేము నేరుగా రంగంలోకి దిగడం లేదు" అని వెల్లడించారు.

## మేడిగడ్డకు ఒక నీతి సుంకిశాలలకు ఇంకో నీతా?

(మొదటి పేజీ తరువాయి)

రాయితీ, రాజీవ్ యువవికాసం సహా అన్ని పథకాలు ఆగిపోయాయి. మీ మాటలు విని విసిగిపోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీభవన్‌కు గొర్రెలు తోలుకొని వచ్చి నిరసన తెలిపారు. మీ మోసాన్ని గుర్తించి మిగతా అన్ని వర్గాల ప్రజలు కూడా ఏకమై గాంధీభవన్‌కు పోటెత్తక ముందే కళ్లు తెరవండి" అని హరీశ్‌రావు సోమవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. కాళేశ్వరంపై బండి సంజయ్ అసత్య ప్రచారాలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కాళేశ్వరం ప్రాజెక్టు గురించి అసత్య ప్రచారాలు చేస్తున్నారని భారాస నేతలు ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో గంగుల కమలాకర్, వినోద్‌కుమార్, పాడి కౌశిక్‌రెడ్డి, కె.సంజయ్, దాసోజు శ్రవణ్ తదితరులు సోమవారం మాట్లాడారు. 'తుమ్మిడిహెట్టి దగ్గర 165 టీఎంసీల నీళ్లున్నాయని సీడబ్ల్యూసీ నివేదికను బండి సంజయ్ చదివి వినిపించారు. బండి చూపిన పత్రంలోనే 63 టీఎంసీలు ఇతర రాష్ట్రాలకు కేటాయించాం. తెలంగాణకు ఉండేది 44 టీఎంసీలనే చెప్పారు. ఇవన్నీ ఆలోచించే కేసీఆర్ కాళేశ్వరం లిఫ్టింగ్ పాయింట్‌ను మేడిగడ్డకు మార్చారు. రూ. లక్ష కోట్ల కన్నా తక్కువ ఖర్చు అయిన కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందని అంటారా? ఇది రేవంత్‌రెడ్డి భాష కాదా? రేవంత్ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ కుప్పకూలింది. సుంకిశాల దెబ్బతింది. వట్టెం మునిగిపోయింది. పెద్దవాగు కొట్టుకుపోయింది. భాజపా వీటిపై ఎందుకు విచారణ కోరదు? దీన్నిబట్టే కాంగ్రెస్, భాజపాల మైత్రి బంధం తెలుస్తోంది' అని విమర్శించారు.

## అవయవదానానికి మాజీ భర్త అనుమతి అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. 'అవయవదాన చట్టం ప్రకారం జీవిత భాగస్వామి ఆమోదం అవసరం లేదు. అందుకు భిన్నంగా ఆసుపత్రి యాజమాన్యం భర్త అనుమతితో లేఖ సమర్పించాల్సిందేనని డిమాండ్ చేస్తోంది. పిటిషనర్ భర్త నుంచి విడిపోయారని చెప్పినా పట్టించుకోవడంలేదు. మరోవైపు పిటిషనర్ మాజీ భర్త అంగీకార లేఖ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. ఈ క్రమంలో పిటిషనర్ తండ్రి ఆరోగ్యం క్షీణిస్తూ వస్తోంది' అని కోర్టు దృష్టికి తెచ్చారు. వాదనలను విన్న న్యాయమూర్తి భర్త అంగీకార లేఖతో సంబంధం లేకుండా అవయవ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించాలని ఆసుపత్రిని ఆదేశించారు.

# నకచర్లపై ఎందాకైనా కొట్లాడతాం

(మొదటి పేజీ తరువాయి)

గత భారాస ప్రభుత్వం అంగీకరించింది. ఆ బనకచర్ల బంకను మా ప్రభుత్వంపై రుద్దేందుకు భారాస చేస్తున్న గోబెల్స్ ప్రచారంపై సమావేశంలో వివరంగా చర్చించాం. గోదావరిలోని తెలంగాణ వాటా జలాల్లో ఒక్క చుక్క కూడా పోకుండా.. చట్టపరంగా, న్యాయపరంగా ఎంత దూరమైనా పట్టుదలగా పోరాడాలని తీర్మానించాం. గత భారాస పాలనలోనే బనకచర్లకు పునాది పడింది. దాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం మసిపూసి మారేడుకాయ చేయడానికి.. ఆనాటి సీఎం, ఆనాటి మంత్రులు తహతహలాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని ఇప్పటికే కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని సీఎం, నీటిపారుదల మంత్రి స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి గత భారాస ప్రభుత్వంలో అప్పటి మంత్రివర్గ సమావేశాల అంశాలన్నీ పూర్తి ఆధారాలతో ఈ నెల 30లోగా విచారణ కమిషన్‌కు అందజేస్తాం. ఆనాటి మంత్రివర్గ ఉప సంఘం ఏ అంశంపై చర్చించింది? ఏం నివేదిక ఇచ్చింది? దాన్ని ఆనాటి మంత్రివర్గం ఆమోదిస్తే.. ఆ పనులు చేశారా? లేదా? అనే పూర్తి వివరాలను కమిషన్‌కు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సీనియర్ అధికారులకు ఈ బాధ్యతను అప్పగించాం.

2036 ఒలింపిక్స్‌కు సన్నద్ధం చేసేందుకు రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేలా, క్రీడా ప్రమాణాలను పెంపొందించేలా రూపొందించిన తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని క్యాబినెట్ ఆమోదించింది. ఇందులో భాగంగా తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు ఆఫ్ గవర్నెన్స్‌ను, తెలంగాణ క్రీడా అభివృద్ధి నిధిని ఏర్పాటు చేస్తారు. జిల్లాల్లో క్రీడల అభివృద్ధికి ఏటా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉండే క్రూషియల్ బ్యాలెన్స్ ఫండ్‌లో పది శాతం కేటాయిస్తారు. స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లకు అర్హత జాబితాలో సీఎం కప్ రాష్ట్రస్థాయి విజేతలకు అవకాశం కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ఏడాది వానాకాలం పంటలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా రికార్డు వేగంతో అందించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతునేస్తం కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసింది. 1.49 కోట్ల ఎకరాలకు ఈ సాయాన్ని పంపిణీ చేసింది. ఇంత తక్కువ వ్యవధిలో దాదాపు 71 లక్షల మంది రైతులకు భరోసా సాయం అందించిన ఘనత మా ప్రభుత్వానిదే. ఈ శుభ సందర్భాన్ని రైతుల సమక్షంలోనే ఉత్సవంగా జరుపుకోవాలని క్యాబినెట్ నిర్ణయించింది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద 2 వేల మంది రైతులతో 'రైతు నేస్తం' కార్యక్రమం నిర్వహించనున్నాం. అన్ని జిల్లాల్లో రైతు వేదికలతో పాటు మండల కేంద్రాల్లో పెద్దఎత్తున ర్యాలీలు, సంబరాలు నిర్వహించాలని క్యాబినెట్ పిలుపునిచ్చింది. ఈ సంబరాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని నిర్ణయం తీసుకుంది.

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ డాక్యుమెంట్ రూపొందించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని నిర్ణయించాం. దీని రూపకల్పన, ప్రణాళికల తయారీకి వివిధ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు, నిపుణులతో సలహా కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. 2035 నాటికి రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా వృద్ధి సాధించాలనేది లక్ష్యం. కేంద్రం ప్రకటించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాల వృద్ధితో పాటు మహిళలు, రైతులు, యువకుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది" అని మంత్రులు వివరించారు.

### ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం

"తెలంగాణ తల్లి విగ్రహాన్ని గత భారాస పాలనలో మర్చిపోతే మా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్ని జిల్లాల కలెక్టరేట్లలో నవంబరు 9లోగా తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

హైదరాబాద్ చుట్టూ నిర్మించబోయే ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. ఆర్ అండ్ బీ విభాగం తయారు చేసిన మూడు ప్రతిపాదనలను పరిశీలించి... చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కి.మీ. పొడవు ఎలైన్‌మెంట్‌కు తుది ఆమోదం తెలిపింది. పరిపాలన సంస్కరణల్లో భాగంగా ఇకపై ప్రతి మూడు నెలలకోసారి క్యాబినెట్ సమావేశాన్ని స్టేటస్ రిపోర్ట్ మీటింగ్‌గా నిర్వహించాలని నిర్ణయించాం. ఆ మూడు నెలల్లో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలుపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌పై ఈ ప్రత్యేక భేటీలో చర్చిస్తారు. దీనికి మంత్రివర్గంతో పాటు అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు హాజరవుతారు.

సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇస్నాపూర్ మున్సిపాలిటీని అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీల్లో కమిషనర్లతో పాటు వివిధ విభాగాల్లో 316 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది.

తెలంగాణ ప్రభుత్వ సలహాదారులుగా ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడిని నియమించాం. క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సలహాలు తీసుకుంటాం. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి స్థాయి పెంచి సిబ్బందిని నియమించాలని నిర్ణయించాం.

ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్న ఉమ్మడి ఆస్తులపై రెండు రాష్ట్రాల అధికారుల కమిటీలు చర్చించాలని తీర్మానించాం.

## భారాస హయాంలో నిధులివ్వకుండానే పనులు



(మొదటి పేజీ తరువాయి)

హయాంలో కేటాయింపులతో సంబంధం లేకుండా భారీగా పనులు మంజూరు చేయడం, వాటిని ఏళ్ల తరబడి సాగదీయడం, కొన్నింటిని కాగితాల్లో తప్ప ప్రారంభించకపోవడం, మరికొన్ని శాఖల్లో కేటాయింపులకు మించి ఖర్చు చేయడం, ఇంకొన్నింట్లో అసలు ఖర్చే చేయకపోవడం వంటి కారణాలతో రాష్ట్రంలో ఆర్థిక అరాచకత్వం ఏర్పడిందన్నారు. దీన్ని సంస్కరించి, గాడిలో పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బడ్జెట్ పరిమితులను పరిగణనలోకి తీసుకొని పనులకు ప్రాధాన్యాన్ని నిర్ణయించడం, చాలావరకు పూర్తయిన పనులను గుర్తించడం, వాటిని ముగించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, నీటిపారుదల, రోడ్లు-భవనాలు, పరిశ్రమల శాఖల మంత్రులు సభ్యులుగా ప్రభుత్వం సబ్ కమిటీని నియమించింది. ఈ కమిటీకున్న ప్రాధాన్యం, ఏర్పాటుకు కారణాలపై సోమవారం 'ఈనాడు'తో భట్టి మాట్లాడారు.

### పూర్తయిన వాటికి తాజాగా అనుమతివ్వాల్సిన పరిస్థితి

"గత ప్రభుత్వ హయాంలో... కొన్ని పనులను ఐదారేళ్ల కిందట మంజూరు చేసినా ప్రారంభించలేదు. ఇవి ప్రాధాన్యమైనవో కావో తెలియదు. ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే మంజూరు చేసి, పని పూర్తిచేసి బిల్లులు చెల్లించలేని పరిస్థితి సైతం ఉంది. ఉదాహరణకు నిజామాబాద్ జిల్లాలో రూ.79 కోట్లతో ఒక ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి, నిర్మాణం పూర్తిచేశారు. బిల్లు మాత్రం చెల్లించలేదు. ఇప్పుడా బిల్లు చెల్లించాలని దస్త్రం రాగా... పరిశీలిస్తే ఆర్థికశాఖ అనుమతే లేనట్లు తేలింది. ఇలాంటి పనులను మొదట కొత్తగా మంజూరు(ర్యాటిఫై) చేసి, తర్వాత బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. సాగునీటి రంగంలో, ఆర్‌అండ్‌బీలో 80-90% వరకు పూర్తయిన పనులు చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి వాటిని పూర్తి చేయడానికి ప్రాధాన్యమిచ్చేలా సిఫార్సులు చేయనున్నాం. మధిర నియోజకవర్గంలో వైరా నదిపై వంతెన నిర్మించారు. కానీ, కిందకు దిగే అనుసంధానం(లింక్) పూర్తికాకపోవడంతో వినియోగంలోకి రాలేదు. గిరిజన గురుకుల సంక్షేమ భవనాల్లో కొన్ని 90% వరకు పూర్తయ్యాయి. తక్కువ నిధులతో పూర్తయ్యే ఇలాంటి పనులన్నీ పూర్తి చేస్తాం" అని భట్టి తెలిపారు.

### ఆ భారం మాపై పడింది..

"బడ్జెట్‌లో 1:3 నిష్పత్తిలో నిధులు మంజూరు చేస్తేనే పనులు కొనసాగుతూ...పూర్తవుతుంటాయి. అయితే గత ప్రభుత్వం ఒక విధానమంటూ లేకుండా వ్యవహరించింది. ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే వివిధ పనులను మంజూరు చేయడంతోపాటు పూర్తి చేశారు. 2023 డిసెంబరు నాటికి గత ప్రభుత్వం మంజూరు చేసి, బిల్లులు పెండింగ్‌లో పెట్టిన పనుల విలువ రూ.1.75 లక్షల కోట్లు. ఇప్పుడు వీటికి చెల్లింపులు చేయాల్సిన భారం మాపై పడింది. చేసిన ఖర్చులోనూ శాఖల మధ్య సమతౌల్యమే లేదు. కొన్ని శాఖల్లో 105% ఖర్చు చేస్తే, కొన్నింట్లో 40% కూడా చేయలేదు. ఇలా సమతౌల్యం దెబ్బతినకూడదని, బడ్జెట్‌ను మించి ఎక్కువ పనులను మంజూరు చేసి... ఆనక వాటిని చేపట్టలేని పరిస్థితి రాకూడదని, మొత్తంగా పనులు, నిధులు, ఖర్చులపై ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవడానికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు" అని భట్టి వెల్లడించారు.

## క్రీడా హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

అధిక మొత్తంలో నిధులు కేటాయించారు. నైపుణ్యమున్న యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తాం. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో వెయిటేజీ పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులకు అత్యధిక ప్రోత్సాహకాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ" అని మంత్రి పేర్కొన్నారు. జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ..త్వరలోనే రాష్ట్రానికి క్రీడా విశ్వవిద్యాలయాన్ని తీసుకురానున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తరాఖండ్‌లో ఇటీవల ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రూ.84 లక్షల చెక్కును అందజేశారు.

## రుణమాఫీ పూర్తిగా అమలుచేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎంపీ లక్ష్మణ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. "కేంద్ర ప్రభుత్వం తరఫున రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలకు రుణాల పంపిణీపై ఈ సమావేశంలో చర్చించాం. రాష్ట్రంలో ఇంకా లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రుణమాఫీని వేగవంతం చేయాలని బ్యాంకర్లకు సూచించా. 2013-14లో రాష్ట్రంలో వ్యవసాయ రుణాల పంపిణీ మొత్తం రూ.27,676 కోట్లు కాగా 2024-25లో రూ.1,37,346 కోట్లకు పెరిగింది. గత 11 ఏళ్లలో రుణాల పంపిణీని ఐదు రెట్లు పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో బ్యాంకింగ్ సేవల విస్తరణ వేగంగా జరిగింది. కొత్తగా 600 బ్యాంకు శాఖలు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 80,931 మంది బ్యాంక్ కరస్పాండెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్నారు.

### అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

విద్య, గృహరుణాల మంజూరులో జాప్యాలు... కిసాన్ క్రెడిట్‌కార్డులు, స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇవ్వకపోతే ఎవరికి ఫిర్యాదు చేయాలి? అనే అంశాలపై స్పష్టమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బ్యాంకర్లకు సూచించా. విశ్వకర్మ యోజన, ముద్రా యోజన, వీధి వ్యాపారులకు రుణాలిచ్చే పథకాలను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లాలని సూచించా. ఈ రుణాల పంపిణీతీరును సమీక్షించాం. ప్రతి బ్యాంకు శాఖలో.. గతంలో రుణం తీసుకోని కనీసం ఒక ఎస్సీ లేదా ఎస్టీ వ్యక్తికి, ఓ మహిళకు కొత్తగా రుణం ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించాం" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

### శ్యామాప్రసాద్‌కు నివాళి

జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని.. ఈ క్రమంలో ఆర్టికల్ 370ని రద్దు చేయాలని మొదట ఉద్యమం ప్రారంభించింది జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. శ్యామాప్రసాద్ లక్ష్యాన్ని ప్రధాని మోదీ నెరవేర్చారని తెలిపారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యాలయంలో సోమవారం 'బలిదాన్ దివస్' నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... దేశమంతా త్రివర్ణ పతాకం ఉండగా కశ్మీర్‌లో మాత్రం మరో జెండా ఉండడాన్ని శ్యామాప్రసాద్ ముఖర్జీ వ్యతిరేకించి, ఆర్టికల్ 370 రద్దు ఉద్యమాన్ని ప్రారంభించారని, నెహ్రూ మంత్రివర్గం నుంచి రాజీనామా చేసి భారతీయ జనసంఘ్‌ను స్థాపించారని వివరించారు. బలిదాన్ దివస్ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భాజపా కార్యకర్తలు లక్షల మొక్కలు నాటారని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి తెలిపారు. రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా నేతలు పాల్గొన్నారు.



## నేత్రదాత కీ.శే. సందిరి సత్యనారాయణ సంస్మరణ సభ

(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 23)

కరీంనగర్ పట్టణం జ్యోతి నగర్ లో ఈ రోజు నేత్రదాత కీ.శే. సందిరి సత్యనారాయణ సంస్మరణ సభ సదశయా ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి నేత్ర దాత కుటుంబ సభ్యులని అభినందించి ప్రశంసా పత్రం అందించి శాలువా తో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భీష్మాచారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రాలని వృధా కాకుండా నేత్రదానం చేసి మరణానంతరం కూడా ఇద్దరు అందులకి చూపు ప్రసాదించి మరల ఈ ప్రపంచాన్ని చూసే అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని నేత్రదానానికి, అవయవ శరీర దానానికి ముందుకు రావాలని ప్రజలని కోరారు. పుట్టెడు దుఃఖంలో కూడా నేత్రదానం కొరకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కుమారుడు రాజేంద్ర ప్రసాద్, కుమార్తె స్ఫూర్తి ,డాక్టర్ పి.రవీందర్, డోలి సుధీర్, గడప కోటేష్, లయన్ జోనల్ చైర్మన్, నాగుల కనకయ్య, గుండు నవీన్, డోలి సాయి కృష్ణ, ఎస్.సంతోష్, జనహిత సేవా సమితి సభ్యులు డోలి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## TSRJC బాయ్ స్కూల్లో రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవేర్నెస్ ప్రోగ్రాం

మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 23

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఉదయం పై అధికారులు యొక్క ఆదేశాలు మేరకు లంబాడితండా గ్రామం లో ఉన్న %యా=జీజ ఎశీఎ%'%౦% స్కూల్ మరియు కాలేజ్ లో మత్తు పదార్థాల గురించి అవేర్నెస్ ప్రోగ్రాం చేయడం జరిగింది ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని, ఎవరు మత్తు పదార్థాలను తీసుకోవడం చేయకూడదు అని వారి జీవితాలను, నాశనం చేసుకోకుండా, మత్తు పదార్థాలు సేకరించడం, చేయడం గానీ, అమ్మడం కానీ చేయకూడదు, అలాగే బంధు వు లు, స్నేహితులు తెలిసినా వారు ఎవరూ కూడా ఈ యొక్క మత్తు పదార్థాల కు బానిస కాకుండా ఉండేలా చూడాలని,అలానే ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మడం సరఫరా చేయడం, చేస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని, సమాచారం అందించి వారి పేర్లు బయటకు చెప్పా బడదు అని చెప్పడం జరిగింది.




## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కె హైమావతి,,,

సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, (జూన్ 24)

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి సంబంధిత వివరాలను శనివారంలోగా ప్రతివారం ఆన్లైన్లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హైమద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. అంతకుముందు ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు జిల్లా అధికారులతో ఇప్పటివరకు ప్రజవాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం మరియు పెండింగ్ వివరాలు శాఖల వారీగా రివ్యూ చేసి జిల్లాలోని ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం పై సదభిప్రాయం కలిగేలా అధికారులు వారి వారి శాఖలకు వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసి ఆయా వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఒకవేళ ఆయా సమస్యలు మీ పరిధిలో లేనట్లయితే ఆ వివరాలను కూడా అర్జీదారుకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 186 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 36 ఫిర్యాదులు స్వీకరణ

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ జూన్ 23



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిఒచడం జరుగుతుందని ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు.నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలిదం... భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం

- ఎస్పీ మహేష్ బి. గితే
- డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరా టంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి
- ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ మారాలి.
- మాదకద్రవ్యాల దుర్వినియోగం - అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో 2%ఎ% రన్.
- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాధ కద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన 2%ఖ% రన్ కు భారీ స్పందన.
- ఉత్సాహంగా పాల్గొన్న చిన్న,పెద్ద,యువతి,యువకులు, విద్యార్థిని విద్యార్థులు,పోలీస్ అధికారులు,సిబ్బంది.

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,జూన్ 23




మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు,యువత/విద్యార్థులతో కలసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన 2కే రన్. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని పిలుపునిచ్చారు. యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని తెలిపారు.ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు.సమాజంలో మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత,ప్రజలు పోలీసు వారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు.మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాలలో భాగంగా జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఐ యాం ఆంటీ డ్రగ్ సోల్జర్స్ అని ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోస్ దిగిన విద్యార్థులు,యువత అధికారులు.అనంతరం ర్యాలీ కి వచ్చిన విద్యార్థులతో.."నేను మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగ్యస్వామి అవుతానని, డ్రగ్స్ వాడటం వలన కలిగే దుష్పరిమానాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మిన, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను."గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబందించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 కి లేదా డయల్100 లేదా మీ పరిధిలో ఉన్న పోలీస్ వారికి సమా చారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదన్నారు. ఈకార్యక్రమంలో సి.ఐ లు మొగిలి, నాగేశ్వరరావు, నటేష్,మధుకర్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, రామ్మోహన్, శ్రీకాంత్, లక్ష్మణ్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ రాజు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో పీజీ చదివే అద్భుత అవకాశం

- స్థానిక ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కోర్సులు
- ఎం.కామ్, ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్ లో చేరేందుకు అవకాశం
- సిపి గెట్ కు దరఖాస్తు చేసుకోవడం ద్వారా ఆన్లైన్ లో సీటు కేటాయింపు
- జూలై 17వ తేదీ వరకు గడువు: ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 23

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం మరియు పరిసర మండలాల డిగ్రీ పట్టభద్రుల 'పీజీ చదవాలి' అనే కలను సాకారం చేస్తూ స్థానికంగానే రెగ్యులర్ పీజీ చేసే అద్భుత అవకాశం ఈ ప్రాంతానికి దక్కింది. ఉన్నత విద్య అయిన పోస్ట్ గ్రాడ్యుయేషన్(పీజీ) లోని ఎం.కామ్ తో పాటు ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్ కోర్సులను కాకతీయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అయిన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గత విద్యా సంవత్సరం 2024-25 నుంచి అందిస్తున్నారు. ఈ మేరకు ఇక్కడ పీజీ మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు 2025-26 ఈ కళాశాలలో పీజీ చదివేందుకు గాను దరఖాస్తు చేసుకునే సమయం వచ్చింది.

### సిపి గెట్ ద్వారా ఆన్లైన్లో సీటు కేటాయింపు

ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరానికి గాను పీజీ కోర్సులలో ప్రవేశాలు కల్పించేందుకు గాను కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్-2025ను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 18వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూలై 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు 500 రూపాయల అపరాధ రుసుముతో జూలై 24వ తేదీ వరకు 2000 రూపాయల అపరాధ రుసుముతో జులై 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది ఆయా సబ్జెక్టుల వారిగా ఆగస్టు మొదటి వారంలో ప్రవేశ పరీక్షలు ఉంటాయి. అందులో కనబరిచిన ప్రతిభ ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లు కేటాయిస్తారు.

### ఈ ప్రాంతం వారికి ఇక్కడే పీజీ చదువు

ఒకప్పుడు బెల్లంపల్లి పరిసర ప్రాంతంలో డిగ్రీ పూర్తి చేసిన వారు పీజీ చదవాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి ఉండేది. వరంగల్, హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్ లాంటి చోట్లకు వెళ్లి వ్యయ ప్రయాసలు పడేవారు. కానీ ఇప్పుడు కొంతమేరకు ఆ బాధలు తప్పాయి. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ చేసే అవకాశం కూడా గతేడాది నుంచి ప్రారంభం అయింది. బెల్లంపల్లి పట్టణం నుంచి నెన్నెలకు వెళ్లే మార్గంలో తాళ్లగురిజాలకు ముందుగా వచ్చే రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ఉన్న ఈ కళాశాలలో అనేక డిగ్రీ కోర్సులతో పాటు మూడు పీజీ కోర్సులు కూడా అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయ రెగ్యులర్ పీజీ కోర్సులను సద్వినియోగం చేసుకొని స్కాలర్షిప్లతో పాటు ఉచిత విద్యను అందిపుచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు తన ఫోన్ నెంబర్ 9959269975లో సంప్రదించాలని కోరారు.



## దమ్మైగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్ప రామారావు కి కృతజ్ఞతలు తెలిపిన ఆర్ జి కే కాలనీ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్.

దమ్మాయిగూడ ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-

దమ్మాయిగూడ మున్సిపల్ ఆర్ జి కే కాలనీ లో ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో గవర్నమెంట్ స్కూల్ ప్రాంగణం మరియు స్కూల్ విజిట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్ప రామారావు ముఖ్య అతిథిగా విచ్చేసి స్కూల్లో ఉన్న కొన్ని సమస్యలపై పరిష్కరిస్తామని స్కూల్ ప్రిన్సిపాల్ కి హామీ ఇవ్వడం జరిగింది స్కూల్లో బీరువా మరియు రాక్ రెండు పిల్లలకి వంట చేయడానికి డబల్ స్టవ్ ఇప్పిస్తానని ముప్ప రామారావు స్కూల్ యాజమాన్యానికి మాట ఇవ్వడం జరిగింది ఎందుకుగాను ఆర్ జి కే కాలనీ ప్రజల తరఫున దమ్మైగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్ప రామారావు కి కృతజ్ఞతలు తెలిపారు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్.

# సుల్తానాబాద్ రూరల్ మండలంలో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి (బలిదాన్ దివాస్) కార్యక్రమం

సుల్తానాబాద్, ప్రజాతీర్పు రిపోర్టర్




డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా ఈరోజు సుల్తానాబాద్ రూరల్ మండలం గట్టెపల్లి గ్రామంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి (బలిదాన్ దివస్) కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరగగా మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గారు చెట్లు నాటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా... భారతీయ సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా భారతీయ జన సంఘ్ ను స్థాపించిన మార్గదర్శి డాక్టర్ శ్యామప్రసాద్ గారు అని, అఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి అని కొనియాడారు, అదేవిధంగా "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా" అని నినదించిన ధైర్యశాలి చాలా మంది యువకులకు స్ఫూర్తి ఇచ్చిన మహనీయుడు శ్యామా ప్రసాద్ గారు అని తెలిపారు, పటిష్ట జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్య చైతన్యశీలిల %ణతీ% శామ్ ప్రసాద్ ముఖర్జీ గారికి ఇవే మా గణ నివాళులు అర్పిస్తున్నామని కందుల శ్రీనివాస్ తెలిపారు... ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి, ప్రబారి కమని రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్, మల్కా భాగ్యలక్ష్మి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి,నల్లవేల్లి బాలకృష్ణ, ఈర్ల ప్రశాంత్, మానుపటి బాలకృష్ణ, కరెంగుల అజయ్, ఐలవేని సంతోష్, ఈర్ల హరీష్, అనిల్ , కోడి సాయికుమార్, అభి, కట్టగొని రాజేష్ తదితరులు పాల్గొన్నారు...

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

- ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి
- చెన్నారావుపేట మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీది..



**చెన్నారావుపేట జూన్23( ప్రజా తీర్పు)**

చెన్నరావుపేట మండలంలోని ప్రతి తండా,గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో పనిచేసిన.. గెలిచిన ఎమ్మెల్యే తన సొంత మండలానికి 18 నెలల కాలంలో ప్రత్యేకంగా ఎన్ని నిధులు తెచ్చాడో ప్రెస్ మీట్ ద్వారా ప్రజలకు చెప్పాలి. చెన్నారావుపేట మండలంలోని పది తండాలకు బీటీ రోడ్లను 9 కోట్లతో మంజూరు చేస్తే నేడు వాటన్నింటినీ రద్దు చేసిన ఘనత గేలిచిన ఎమ్మెల్యేది. సొంత ఏజెన్సీ కోసం, కాంట్రాక్టర్ పనుల కోసం తండాలకు మంజూరైన బీటీ రోడ్లను రద్దు చేశారు. నేను తెచ్చిన నిధులతోనే గెలిచిన ఎమ్మెల్యే, బీటీ రోడ్ల పనులు చేస్తున్నాడు. నేను మంజూరు చేసిన బ్రిడ్జిలను చెక్ డ్యాములను బీటీ రోడ్లను కమిషన్ల కోసం అమ్ముకుంటున్నారు. చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రజలను రాజకీయాల కోసం పదవుల కోసం ఓట్ల కోసం వాడుకుంటున్నారు.నేను ఓటమి చెందినప్పుడు బాధపడలేదు కానీ ఇప్పుడు అభివృద్ధి నిలిచిపోయినందుకు బాధపడుతున్నాను.. నాడు నేను శాసనసభ్యుడి గా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పించి ఇరిగేషన్ మరియు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ల ద్వారా ప్రత్యేక జీవో నెంబర్ 396 %ఙ% 20 ద్వారా బ్రిడ్జిల నిర్మాణానికి 35 కోట్లా రూపాయల నిధులు తీసుకు రావడం జరిగింది. నాడు అసాధ్యం అనుకున్న బ్రిడ్జి నిర్మాణాన్ని మొండి పట్టుదలతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ఇంటర్ స్టేట్ పర్మిషన్ తీసుకొని హైడ్రాలిక్ క్లియరెన్సతోపాటు అన్ని అనుమతులను తీసుకువచ్చాను. రెండు మండలాలను అనుసంధానం చేస్తూ మూడు వారదుల నిర్మాణానికి పూర్తిస్థాయి అనుమతులు తీసుకువచ్చినా.18 నెలలు గడిచినా కూడా బ్రిడ్జిల్లా పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరం.ఈ ప్రాంత ప్రజల దీవెనలతో కేసిఆర్ అసీస్సులతో గెలిచిన అనతి కాలంలోనే ఎన్నడూ లేని విధంగా చెన్నారావుపేట మండలాన్ని,నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించినా.పాకాల రంగాయ చెరువు ప్రాజెక్టు, జిల్లాహాస్పిటల్ మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కళాశాల హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ , ఎస్సీ, ఎస్టీ, బీసీ,గురుకుల పాఠశాలలు ,కళాశాలలు ఏర్పాటు చేశాం. చెన్నారావుపేట మండల కేంద్రంలో డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ కు నిధులు,రైతు వేదికలు,గోదాములు, పల్లె దావకానలు, వివిధ గ్రామాలకు డబుల్ రోడ్లు,బీటీ రోడ్లు, సిసి రోడ్లతో పాటు , చెక్ డ్యాం కం..బ్రిడ్జి లాంటి చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులను చేశాం ..ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చెన్నారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చినా ఆరు గ్యారెంటీలు 420 హామీల పైన ప్రజలు నిలదీయాలి. గ్రామాలలో, తండాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చి, సంక్షేమ పథకాల పేరుతో ఎన్నికల్లో లబ్ది పొందాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఇంచార్జ్, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు , మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా మరియు యువజన సంఘాల బాధ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తల పై అధికారులకు ఆదేశాలు

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జాన్23(ప్రజాతీర్పు):**

వర్షాకాలం నేపథ్యంలో డయేరియా కేసులు పెరిగే అవకాశం ఉన్నందున, ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అతిసార వ్యాధి నిరోధక అవగాహనా కార్యక్రమంపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆహార, నీరు, పారిశుధ్య విషయాల్లో మరింత అప్రమత్తంగావ్యవహరించాలని, పట్టాన, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి జూలై 31 వరకు ఇంటెన్సిఫైడ్ డయేరియల్ కంట్రోల్ ఫోర్ట్‌నైట్ (ఐడీసీఎఫ్) కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని సూచించించారు. 5 ఏళ్ల లోపు చిన్నారుల్లో నీళ్ల విరేచనాల నివారణ లక్ష్యంగా 45 రోజులపాటు అవగాహనా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. జిల్లాలో 1,88,929 కుటుంబాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సర్వేలో నిర్వహించి 73,715 మంది చిన్నారులను గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని సూచించారు.అంగన్వాడీలు, పాఠశాలలు, వసతి గృహాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వర్షాకాలంలో డయేరియా ప్రభావం అధికంగా ఉండే కారణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలను పంపిణి చేయాలనీ ఆదేశించారు. ఇటుక బట్టీలు, గిరిజన తండాలు, సంచార జాతుల నివాస ప్రాంతాల్లో మొబైల్ వాహనాల ద్వారా వైద్యసేవలు అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ %ళి%రెవెన్యూ%ౌ% కిషోర్ కుమార్, డీఎంహెచ్ఓ డా.రాజేందర్, ఆర్డీఓ రత్నకల్యాణి, ఐసీడీఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జాన్23(ప్రజాతీర్పు):**

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతినపరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. అలాగే వానకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. వనమహోత్సవంలో భాగంగా శాఖల వారీగా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలనీ సూచించారు. జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను అర్హులని లబ్దిదారులకు అందేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ లో ఉత్సాహాభరితంగా ఒలింపిక్ డే రన్ కార్యక్రమం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జాన్23(ప్రజాతీర్పు):**


నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఒలింపిక్ డే రన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొని, జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఎన్టీఆర్ స్టేడియం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు, అక్కడి నుంచి తిరిగి స్టేడియం వరకు ఈ ర్యాలీ సాగింది. ఒలింపిక్ డేను పురస్కరించుకొని నిర్వహించిన ఈ రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులు, యువతీయువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్ఫూర్తిదాయకంగా ప్రదర్శన ఇచ్చారు.జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో క్రీడలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎసిజిఈ పరమేశ్వర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, పెటా ప్రెసిడెంట్ భూక్యా రమేష్, సెక్రటరీ భోజన్న, ఎంఈఓ నాగేశ్వర్ రావు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.



## బ్యాంక్ లాప్ టాప్ అప్పగింత

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జాన్23(ప్రజాతీర్పు):**

నిర్మల్ నుండి నిజామాబాదు వెళ్తున్న ఎక్స్ ప్రెస్ బస్సులో బ్యాంకు లాప్ టాప్ మరిచిపోయి సోమవారం పోచంపాడ్ లో బస్సు దిగిపోయాడు ఓ బోథ్ బ్యాంక్ ఉద్యోగి గంగాప్రసాద్ టికెట్ పై ఉన్న కండక్టర్ నంబర్ ఆదారంగా నిజాంబాద్ కు వచ్చి ఆన్ డ్యూటీ కంట్రోలర్ విజలెన్స్ వారి సమక్షంలో లాప్ టాప్ ను అప్పగించడం జరిగింది.నిజాయితో లాప్ టాప్ ను అప్పగించిన వాజీద్ కండక్టర్ ను డిపోమేనేజర్ కే పండరి అభినందించారు.



## అహ్మద్‌గూడ (RGK),SV నగర్ (చక్రిపురం) సబ్-స్టేషన్ పరధిలో విద్యుత్ అంతరాయం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్ కుమార్):-**

మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి కిసర మండలం లో అహ్మద్ గూడ 33/11. కేవీ సబ్ స్టేషన్, చక్రిపురం సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు, 11 %ఖఎ% ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా కింది 11 %ఖఎ% ఫీడర్లలో మంగళవారం 33/11 %ఖఎ% అహ్మద్‌గూడ (%=+ఖ%) సబ్-స్టేషన్ నుండి 10:00 గంటల నుండి 13:00 గంటల వరకు అలాగే 11 %ఖఎ. వా ఎ% నగర్,33/11 %ఖఎ% చక్రిపురం సబ్-స్టేషన్ నుండి 14:00 గంటల నుండి 17:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఎ. రాజేంద్ర ప్రసాద్,అసిస్టెంట్ ఇంజనీర్ టిజిఎస్‌పిడిసిఎల్ నాగరం సెక్షన్, ప్రకటన లో తెలిపారు. 33/11 %ఖఎ% అహ్మద్‌గూడ (%=+ఖ%) సబ్-స్టేషన్ విద్యుత్ అంతరాయం అయ్యే ప్రాంతాలు %=+ఖ, 2-దీఎఖ%, హరిదాస్‌పల్లి, సింధు వనం కాలనీ మరియు గురుకుల్ స్కూల్.

**33/11 %ఖఎ% చక్రిపురం సబ్-స్టేషన్**

ప్రభావిత ప్రాంతాలు:-ఉషోదయ కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ, ఎస్ వి నగర్, పిఎంఆర్ ఎన్క్లేవ్, ఎస్ ఎంహెచ్ ప్లాజా, వెంకటాద్రి కాలనీ, మామిళ్ల నారాయణ కాలనీ, వివిఎస్ఎన్ గార్డెన్స్, బ్రహ్మయ్య కాలనీ, ఈశ్వరపురి కాలనీ, సాయి నివాస్ నగర్, జి పి కాలనీ మరియు సాయి శుక్లా కాలనీ.11 %ఖఎ% విద్యుత్ ఉపకేంద్రాలకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. విద్యుత్ వినియోగదారులు పారిశ్రామికవేత్తలు గమనించి సహకరించాలని కోరారు.

## ఒకే రాజ్యాంగం,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాది శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ...

### శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది



**నర్సంపేట జూన్ 23( ప్రజా తీర్పు)**

నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం కార్యాలయంలో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ (జనసంఘ్) వ్యవస్థాపకులు వర్ధంతి బలిదాన్ దివాస్ సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి అనంతరం బూత్ 171,172,178,168,148,151, 179 బూతులలో మొక్కలు నాటడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ.దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ని,నెహ్రూ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370 చట్టాన్ని వ్యతిరేకిస్తూ , కేంద్రమంత్రి పదవి కి రాజీనామా చేసి జనసంఘ్ ను స్థాపించి దేశంలో ఒకే రాజ్యాంగం ఒకే ప్రధాని,ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాదని, వారి స్ఫూర్తి తోనే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ ఆర్టికల్ 370, 35 -ఏ రద్దు చేయటం జరిగిందని గుర్తుచేశారు,దేశ సమగ్రతను,ఐక్యతను కాపాడేందుకు వారి చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణాత్మకం, విలువలు కోసం కట్టుబడిన వారి జీవితం మనకు స్ఫూర్తిదాయం అని అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్యాల వినయ్ కుమార్,మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి, బీజేవైఎం జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, కొంకీస విగ్నేష్ గౌడ్,చిలువేరు అన్వేష్ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు,కందగట్ల నాగరాజు, పోనుగోడు రవీంద్ర చారి, తౌటమ్ నిశాంత్, ముత్యాల శ్రీనివాస్,మాస్ శివ, చేను నరేష్, తప్పెట్ల సతీష్, శ్రీకాంత్ కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

## 25 నుండి శాఖాంబరీ ఉత్సవాలు



**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 23 )**

కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా ఈనెల 25 నుండి జూలై 10 వరకు శాఖాంబరీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్ తెలిపారు. 25న అమావాస్య సందర్భంగా ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయంలోని దుర్గాభవానీ అమ్మ వారికి ఫలపంచామృతాభిషేకం, విశేష పూజలు, ధ్వజారోహణం కార్యక్రమాలు జరుగుతాయని ఆయన పెర్కోన్నారు. ఈ ఉత్సవాల్లో రోజుకోక్క కూరగాయాలతో అమ్మవారిని అలంకరిస్తారని ఆయన తెలిపారు. జూలై 4న చండీహెూమం, పూర్ణాహుతి, 10న గురుపౌర్ణమి పురస్కరించుకుని వ్యాసపూజ, అమ్మవారికి పల్లకిసేవ, సహస్ర దీపాలంకరణ, ఉయ్యాల సేవ, విశేష పూజలు జరుగుతాయని ఆయన తెలిపారు. శాఖాంబరీ చివరి రోజైన 10వ తేదీన అమ్మవారిని 54 రకాల కూరగాయలతో అలంకరిస్తారని ఈ ఉత్సవాలలో భక్తులు పాల్గోని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# పల్లెలలో ఇందిరమ్మ ఇంటి సంబరాలు

### హర్షం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.



**చెన్నారావుపేట జూన్ 23(ప్రజా తీర్పు)**

పేదోడి కళని నేడు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ సంబరాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ లబ్ధిదారులు బాధవత్ అనూష షేక్ కయాజ్ లకు ఇందిరమ్మ గృహ నిర్మాణ ముగ్గు పోసి భూమి పూజలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేద వాడికి అందించాలనే సంకల్పంతో ఉందని వారు అన్నారు.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నియోజకవర్గం లోని గ్రామాలలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ సంక్షేమ ఫలాలు అందుతాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ భూక్య సురేష్ బాధవత్ పెద్ద పెద్దమ్మల రాజేందర్ ముత్యం భద్రయ్య లావుడ్యా వెంకన్న బాధవత్ చందర్ మాలోత్ బీమా భూక్య రాజేందర్ బోనగిరి నర్సయ్య ఆకుల అశోక్ బాధవత్ బాలు నాయక్ తేజవత్ భద్రు నాయక్ ఇస్లావత్ ఈర్యా నాయక్ వీరు నాయక్ తేజవత్ శివ కరెడ్ల శివ భూక్య ఊమ్లా ఒంటరి అశోక్ బాధవత్ సురేష్ స్వామి మూడు రాజు సంతోష్ నాయిని రమేష్ రాజేందర్ రవి నాయక్ బాలస్వామి త్రినేశ్ మహిళలు ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదుల్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్23 (ప్రజాతీర్పు):**
జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయని, పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన తో చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమం లో నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీన ,పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, డి సి ఆర్ బి ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.



## తొలిసారి సొంత ఇంటివాడైన బండి సంజయ్

### బ్యాంకు రుణంతో పాత ఇంటిని కొనుగోలో చేసిన కేంద్ర మంత్రి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 23)**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తొలిసారి ఓ ఇంటిని కొనుగోలు చేశారు. సుధీర్ఘ కాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్న బండి సంజయ్ రెండు సార్లు కార్పొరేటర్ గా, రెండు సార్లు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నారు. అయినప్పటికీ ఇంతకాలం తన అత్తమ్మ నివాసంలోనే ఉంటున్నారు. తన పేరిట ఒక్క ఆస్తి కూడా లేదు. ఈ నేపథ్యంలో కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయం పక్కనున్న రెండు గుంటల స్థలం కలిగిన పాత నివాసం అమ్మకానికి రావడంతో రూ.98 లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన మొత్తంలో రూ.85 లక్షలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి రుణం తీసుకున్నదే. సంజయ్ సతీమణి అపర్ణ ఎస్ బీఐ ఆఫీసర్ కూడా కావడంతో బ్యాంకు లోన్ తో ఆ ఇంటిని కొనుగోలు చేయడం గమనార్హం. అందులో భాగంగా ఈరోజు కరీంనగర్ లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి విచ్చేసిన బండి సంజయ్ ఆ ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకున్నారు. మరోవైపు తొలిసారి చిన్న ఇంటిని కొనుగోలు చేసిన బండి సంజయ్ ఎంపీ కార్యాలయానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు ఆ ఇంటిని చూపించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేయడం కన్పించింది. "ఒక్కసారి కార్పొరేటర్ గా, ఎమ్మెల్యేగా గెలిస్తేనే వందల కోట్ల రూపాయలు ఆస్తులు కూడబెట్టుకోవడం చూస్తున్నాం. బినామీ పేర్లతో వేల కోట్ల ఆస్తులను దాచుకోవడం చూశాం. కానీ సుధీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతున్న మా సంజయ్ మాత్రం ఇప్పటి వరకు చిల్లిగవ్వ కూడా సంపాదించుకోకుండా పార్టీకి, కార్యకర్తల కోసం ఖర్చు చేశారు. ఇన్నాళ్లకైనా ఓ ఇంటివాడైనందుకు సంతోషంగా ఉంది"అంటూ సంజయ్ అనుచరులు వ్యాఖ్యానించడం విశేషం.




## కోహెడలో ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ జూన్ 23 )**

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను బిజెపి కోహెడ మండలశాఖ నేతృత్వంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్బంగా బిజెపి కోహెడ మండల శాఖ అధ్యక్షుడు జాలిగాం రమేష్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ గొప్ప జాతీయ వాది, రాజనీతిజ్ఞుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. 33 సంవత్సరాల పిన్నవయసులో కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు నిర్వర్తించారని పేర్కొన్నారు. 1944లో హిందూ మహాసభ అధ్యక్షుడయ్యారని, 1951 అక్టోబర్ 21న భారతీయ జన సంఘ పార్టీని ఏర్పాటు చేసి అధ్యక్షుడు అయ్యారని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ విలీనం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని, 1953 జూన్ 23న డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అనుమానాస్పద పరిస్థితుల్లో జైల్లోనే మరణించారని రమేష్ అన్నారు. యువత ఆయన స్ఫూర్తిగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్ వివిధ బాధ్యతల్లో ఉన్న నాయకులు మ్యాకల రజనీకాంత్ రెడ్డి గుగ్గిళ్ళ శ్రీనివాస్ రామంచ రాంచంద్రరెడ్డి అన్నాడి లక్ష్మారెడ్డి వేముల రమేష్ నరాల శ్రీకాంత్ నాగు అజయ్ బండ సుమన్ యాదవ్ గోగికారి సతీష్ ముంజ సాగర్ గౌడ్ ఎసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి జాలిగం సంపత్ భీమ్ రెడ్డి లక్ష్మారెడ్డి పందిపల్లి రవితేజ దానబోయిన రమేష్ తదితరులు హాజరయ్యారు.

## వేతనాలు అందించాలని దేవాదాయ శాఖ మంత్రికి వినతి

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,జూన్ 23**



రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చకుల వేతనాల విషయమై సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ను రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ అధ్యక్షులు కొండమాచార్యులు,వర్కింగ్ ప్రెసిడెంట్ గోంగళ్ళ రవికుమార్, కోశాధికారి కందార్తై వెంకటరమణాచార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు బిటుకూరి గోపాలచార్యులు, ముఖ్య సలహాదారులు పంచరత్నాల మురళి ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ విషయమై కమిషనర్ తో చర్చించి వెంటనే వేతనాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# భారత్ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 23 )**



భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్రహెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని పరితపించడమే కాకుండా 370 ఆర్టికల్ రద్దు కోసం బలిదానమయ్యారని తెలిపారు. తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా త్రుణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని స్మరించుకున్నారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు తన మాత్రుమూర్తితో కలిసి మొక్కను నాటారు. అనంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకుని మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశం కోసం యుద్ధం చేయ డానికి సిద్ధంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు. పార్టీ, వ్యక్తులు, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనే. ఒక్క మాటలో చెప్పాలంటే...తన జీవితాన్ని సిద్ధాంతానికి అంకితం చేయడమే కాకుండా అదే సిద్ధాంతం కోసం పదవులను సైతం త్రుణప్రాయంగా వదిలేసిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ స్వతంత్ర ఫలాలు అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్లమెంట్ లో పోరాడితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం శ్యామాప్రసాద్ కు మద్దతు తెలిపారంటే ఆయన గొప్పతనం, కమిట్ మెంట్ ను అర్ధం చేసుకోవచ్చు. ఆనాడు పార్లమెంట్ లో నెహ్రూ మాట్లాడుతూ 'నీ పార్టీ ఎంత? నువ్వెంత? నీ పార్టీని మొత్తాన్ని అణిచివేస్తా'నని చెబితే.... అందుకు ప్రతిగా "నా పార్టీని అణిచివేయడం సంగతి తరువాత చూద్దాం. అణిచివేస్తాననే మీ ఆలోచననే అణిచి వేస్తా" నంటూ ధీటుగా బదులిచ్చిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ. భారతదేశ రక్షణ కోసం అణ్వస్త్రాలు ఉండాలని ఆకాంక్షించిన దూరదృష్టి కలిగిన నాయకుడు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం స్వదేశీయులు కాశ్మీర్ వెళ్లాలంటే పర్మిట్ కార్డు తప్పనిసరి అని విధానం తీసుకొస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ కార్డు ఎందుకని ప్రశ్నిస్తూ 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ నహీ ఛలేగా...నహీ ఛలేగా' అంటూ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ అన్నారు. 370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహానేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ. భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ తపిస్తే... మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ. మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రదేశాలతో పోటీ పడుతోంది. దేశ ప్రజలంతా మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలపాలనే లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, మాజీ కార్పరేటర్లు బండ రమణారెడ్డి, కొలగాని శ్రీనివాస్ సహా పలువురు నాయకులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కాంగ్రెసు పార్టీ లో చేరికలు

- వార్డు ఇంచార్జ్ లక్కార్స్ రజిత-రమేష్

**నర్సంపేట జూన్ 23 (ప్రజా తీర్పు)**



పట్టణంలో 1వ వార్డులోని కార్ల్ మార్క్స్ కాలనీ లో గత 15 సంవత్సరాలుగా వివిధ పార్టీల్లో సిపిఎం,ఎంసిపిఐ యు పార్టీలో ఉన్న 30 కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా పాలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరును చూసి కాంగ్రెస్ పార్టీలో కందికట్ల రజిత వీరేష్( జడ్పిటిసిగా పోటీ చేసిన అభ్యర్థి) న్యాయవాది వారి ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం కాంగ్రెస్ పార్టీ1వ వార్డులో మరింత బలం పెంచుకుందని కాంగ్రెస్ పార్టీ 1వ వార్డు ఇంచార్జ్ లక్కార్స్ రజిత-రమేష్ లు అన్నారు.. ఈ సందర్బంగా వార్డు ఇంచార్జ్ లక్కార్సు రజిత-రమేష్ మాట్లాడుతు 1వ వార్డులో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిసి రోడ్లు ,సైడ్ కాల్వల నిర్మాణం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు తోపాటు మరెన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కారల్ మార్క్స్ కాలనీలో గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లను మంచినీటి సౌకర్యం ప్రజా ప్రభుత్వంలో అందించామని అన్నారు ఈ అభివృద్ధి కార్యక్రమాలు చూసి కార్ల్ మార్క్స్ కాలనీలో వివిధ పార్టీల పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కుటుంబాలు పులిపాక రాజేష్, ఎండి ఆరిఫ్ పెండ్యాల మల్లేష్, ఈసంపల్లి మల్లేష్, పులిపాక నాగరాజు, ముప్పారపు రాజేందర్,బాబా సరోజన సాంబార్ రవి కందిక కిషన్, గెల్ల రాజు చాంద్ బి హకీమ్ రసూల్ మక్బూల్ ఎస్కే వలి ,కోర్ర మాలి, కుక్కల నర్సమ్మ ,బొల్లు వెంకట్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో 1వ వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు పేదలకు సంక్షేమ పథకాలు అందించడం కోసం కృషి చేస్తామని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు పోతామన్నారు.. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్,కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి కృష్ణ, శిరంశెట్టి రాజు,మేక వెంకన్న, ఎరుకల రమేష్,బత్తుల శివకృష్ణ,చిలువేరు కమలాకర్, శ్రీరామ్ శెట్టి సురేష్,నల్లెడ సతీష్,షేక్ సుభాన్,తదితరులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి

**అంబేద్కర్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత పాత సత్యయి**

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 23: సోమవారం:**



భారత రాజ్యాంగ నిర్మాత. డాక్టర్. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని, ధర్మారం మాజీ సర్పంచ్, అంబేద్కర్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత పాత సత్యం డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ పరిధిలోని ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా కునకచర్ల మండలం, పుట్టపహాడ్, ఖమ్మం జిల్లా వైరా మండలంలోని కనకగిరి, సిరిపురం, లో గుర్తు తెలియని. వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాల ,ధ్వంసలూ రోజు రోజుకి పెరిగిపో తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోకపోవడం వల్లనే ఇలాంటి వరుస సంఘ టనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి చట్ట పరంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.



## కోరుట్లపేట పాఠశాలకు మేడిపల్లి ఎమ్మెల్యే సత్యం చేయూత

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ ఎల్లారెడ్డిపేట జూన్ 23**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కోర్టపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తాను చిన్న నాడు చదువుకున్న, ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం సందర్శించారు. తన సొంత గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలకు సంబంధించిన పలు అంశాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల కొరత ఉందని తెలుసుకొని విద్యా వాలంటరీ కోసం నెల నెల 6వేల రూపాయలను తాను సొంతంగా చెల్లిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం కృషి చేస్తానని తెలుపుతూ విద్యా సంబంధిత అధికారి ఫోన్లో మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశంపై కూడా జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను చిన్ననాడు చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతుగా అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



జగిత్యాల పట్టణంలోని 14వ వార్డుకు చెందిన ముద్దం రాజు,తోట జమున,బొక్కల మల్లికార్జున్, మూలాసపు రాజు (శంకర్),ముద్దం రాజేశ్వరి, బాసోజీ లక్ష్మి, రాచమల్ల గంగవ్వ,ముఖ్యమంత్రి సహాయనిధి మరియు కళ్యాణ లక్ష్మి చెక్కుల నుండి 4లక్షల 10వేల రూపాయల విలువగల చెక్కులను అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు గౌరవ శ్రీ సంజయ్ కుమార్ గారు,కూతురు శేఖర్ ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# ఒలంపిక్ క్రీడల ఔనత్యాన్ని చాటిన అల్ఫోర్స్ లో ఇ-టెక్నో స్కూల్

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 23)**



ఒలంపిక్ క్రీడలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని మరియు వీటి ద్వారానే దేశాల మధ్య సహాయం మరియు సమన్వయాన్ని ఏర్పాటు చేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో స్ఫూర్తిదాయకంగా నిర్వహింపబడినటువంటి అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి క్రీడా జ్యోతిని వెలిగించి పతాకావిష్కరణ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడలు చాలా పురాతనమైనవని, ఈ క్రీడల ద్వారా వివిధ దేశాల పట్ల సత్సంబందాలు కొనసాగుతున్నాయని వివిధ దేశాల మధ్య వైరం ఉన్నప్పటికి ఈ క్రీడల ద్వార సమసిపోతుందని, శాంతి స్థాపనకు మార్గం సఖమం అవుతుందని తెలుపుతూ క్రీడల ద్వారా దేశ ఔనత్యాన్ని పెంపొందించడమే కాకుండా ఆర్థికంగా దేశానికి వనరులు పెరుగుతాయని ముఖ్యంగా ప్రజల యొక్క తలసరి ఆదాయం సైతం పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. మన దేశంలో భారతదేశ ప్రభుత్వం వారు అనేక సదుపాయాలతో పాటు పారితోషకాలను సైతం ఇస్తున్నదని వీటన్నింటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకున్నట్లైతే క్రీడలలో అగ్రగామిగా ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. పురాతన కాలంలో ప్రారంభమైన ఈ క్రీడ నేటికి వన్నె తగ్గకుండా ప్రతి సం? రెట్టింపు ఉత్సాహంతో సన్నాహకంగా నిర్వహిస్తు లోటుపాట్లను సరిచేసుకుంటు ఉత్తమంగా పాల్గొంటున్నారని కొనియాడారు. భారతదేశంలో భారత్ ఒలంపిక్ సంఘం వారి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, ప్రోత్సహకాలను అందజేయడం శుభ పరిణామమని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా క్రీడల్లో జరిగే లాభాలు, ఏ ఇతర వాటిలో ఉండవని తెలిపిన నృత్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అధ్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు పారితోషకాలను అందజేసి అభినందిస్తూ భవిష్యత్తుల్లో పలు క్రీడా పోటీలలో పాల్గొని క్రీడా స్ఫూర్తి చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనల్ పంచాయతీ అవార్డుల కొరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు పోటీలో పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ కె.హైమావతి**



**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి (జూన్ 24)**

నేషనల్ పంచాయతీ అవార్డు కొరకు గ్రామ పంచాయతీల నుండి దరఖాస్తు చేసుకోవడం పై జిల్లా మరియు మండల స్థాయి అధికారులకు సోమవారం సమీకృతం జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలసి జిల్లా కలెక్టర్ శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అవార్డులు, ప్రశంసలు సమర్థవంతంగా పని చేయడానికి ఎంతో ప్రోత్సాహం అందిస్తాయన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పావర్టీ ఫ్రీ అండ్ లైవ్ లీ హుడ్స్ పంచాయితీ, హెల్తీ పంచాయత్, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయత్, వాటర్ సఫిసియంట్ పంచాయత్, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయత్, సెల్ఫ్ సఫీసియంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ పంచాయత్, సోషల్లీ సెక్యూర్డ్ పంచాయత్, పంచాయత్ విత్ గుడ్ గవర్నెన్స్ మరియు ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ ఈ 9 థీమ్ లను ప్రామాణికంగా తీసుకున్నారు. జిల్లాలో ప్రతి గ్రామం ఏదో ఒక థీమ్ లో అప్లై చేయాలి. ప్రతి మండల్ అన్ని థీమ్స్ లలో అప్లై చేయాలి. థీమ్స్ వైస్ డేటా లిస్టు పెట్టుకొని నింపాలి వీటి ప్రతి హార్డ్ కాపీపై పంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవో, ఎంపీవో అందరి సహకారం ఉండాలి. జిల్లా అధికారులు ఆయా డేటా ను విషయాలను అందించాలని డేటాను అత్యంత నిబద్ధతతో పారదర్శకంగా ప్రశ్నలకు సమాధానము ఇవ్వాలని సూచించారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు పెట్టే కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈత, మునగ మొక్కలు ముఖ్యముగా నాటాలని తెలిపారు. కొత్తగా వేసిన సీసీ రోడ్ వేసిన ఇరువైపుల ప్లాంటేషన్ చెయ్యాలి. ఇందిరమ్మ ఇళ్లు లలో పేమెంట్ లో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించాలని లబ్ధిదారులకు నమ్మకం కల్పించి వారు ఇల్లు కట్టుకునేలా ప్రోత్సాహం అందించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు, మండల మరియు జిల్లా అధికారులు సమన్వయం తో పనిచేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా చికెన్ గున్యా లాంటి వ్యాధులు రాకుండా చూసుకునేలా డ్రై డే యాక్టివిటీస్ వర్షపు నీటి నిలవకుండా చూసుకోవాలని ఎక్కడైనా ఎలాంటి కేస్ వస్తె ఫీవర్ సర్వే నిర్వహించి బ్లీచింగ్ పౌడర్ మరియు స్ప్రే చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఎంఈఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు



## మృతురాలి కుటుంబాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్ :23: సోమవారం:**

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మడిపల్లి గ్రామంలోని మృతురాలు అంబాల వజ్రమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, మృతురాలి భర్త అంబాల రాజయ్య కుమారులు అంబాల కిరణ్ కుమార్, అంబాల నరేష్ కుమార్, లను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ... అంబాల వజ్రమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని అంబాల వజ్రమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ఆశీర్వాదం వారి కుటుంబానికి ఎల్లవేళలాఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో నగరం గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు సంపత్, అంబాల రాజు, అంబాల చంద్రయ్య ,శనిగరపు రవీందర్ రాం సురేష్, సిరిసిల్ల కిషన్ కొలుగూరి చిన్న కల్వల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మాధకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

- ప్రకృతిని ప్రేమిద్దాం - చెడు వ్యసనాలకు దూరంగా ఉందాం.
- ఆరోగ్యకరమైన జీవితం కోసం చెట్లు నాటి మత్తు పదార్థాలను దూరంపెట్టె అలవాటు పెంచుకుందాం.
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ జూన్ 23**

సోమవారం రోజున ఇల్లంతాకుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థుల,పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి మొక్కలు నాటే కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గితే పాల్గొన్నారు..మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి అవగాహన కల్పించిన పోలీస్ అధికారులు సిబ్బంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరు ప్రకృతిని ప్రేమిస్తు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.మాధకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థిని విద్యార్థులు భాగస్వామ్యం కీలకమని, మాధకద్రవ్యాల వలన కలుగు అనర్ధాలపై కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, గ్రామాల్లో అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరు చెట్లు నాటుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అలవాటు చేసుకోవలన్నారు.విద్యార్థులతో ప్రతిజ్ఞ అనంతరం వారితో కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీ దిగి విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా ఎస్పీ.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ మొగిలి, టాస్కోఫోర్స్ సి.ఐ నటేష్,ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు అశోక్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే లక్ష్యం, నేరాల నియంత్రణే మా ధ్యేయం

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్ప ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 23**



మంచిర్యాల జిల్లా: మందమర్రిలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం' పౌరుల రక్షణ, భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నామని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) శ్రీ శశిధర్ రెడ్డి ఉద్ఘాటించారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝూ (డిఐజి), ఐపీఎస్, మరియు మంచిర్యాల డీసీపీ శ్రీ ఎ. భాస్కర్, ఐపీఎస్ గార్ల ఆదేశాల మేరకు, బెల్లంపల్లి ఏసీపీ శ్రీ రవికుమార్ పర్యవేక్షణలో, ఈరోజు తెల్లవారుజామున మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్వీ టెంపుల్ ఏరియాలో సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం'ను విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు కాలనీలోని అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఏరియాకు కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరించడంతో పాటు, సరైన ధ్రువ పత్రాలు లేని 27 ద్విచక్ర వాహనాలను మరియు 4 త్రిచక్ర వాహనాలను (ఆటోలు) సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ నేర నిర్మూలన సాధ్యమని అన్నారు. కాలనీలో అపరిచితులు, నేర చరిత్ర కలిగిన వారు ఆశ్రయం పొందుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు రహస్యంగా సమాచారం అందించాలని కోరారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వారోత్సవాల్లో భాగంగా, మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇదే సమయంలో, అందిన పక్కా సమాచారంతో ఒక మహిళ ఇంటిపై దాడి చేసి, అమ్మకానికి సిద్ధంగా ఉన్న 8 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకున్నామని, ఆమెపై కేసు నమోదు చేశామని సీఐ వెల్లడించారు. కాలనీల స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, దీనికి పోలీసుల పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై రాజశేఖర్, అదనపు ఎస్సై శ్రీనివాస్, రామకృష్ణాపూర్ అదనపు ఎస్సై లలిత, ఇతర పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## నాయకత్వం వైపు ఒక అడుగు, అద్విత ఇన్వెస్టిచర్ కార్యక్రమం 2025%-26

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 23)**

2025%-%26 విద్యా సంవత్సరానికి గాను అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహించిన ఇన్వెస్టిచర్ కార్యక్రమం గొప్ప గౌరవంతో, ఉత్సాహంగా జరిగింది. ఈ వేడుక శాస్త్రీయ నృత్యంతో కూడిన ఆహ్వాన గీతంతో మొదలై, దీపప్రజ్వలనతో విద్యా వెలుగుని ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ విద్యార్థి మండలి సభ్యులను మ్యానేజింగ్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ బ్యాడ్జ్‌లు, శాలువాలతో గౌరవించారు. ప్రజాస్వామ్య మార్గంలో ఎంపికైన సభ్యుల్లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డెప్యూటీ హెడ్స్, స్పోర్ట్స్, డిసిప్లిన్, కల్చరల్ మరియు హౌస్ ప్రిఫెక్ట్స్ ఉన్నారు. చిన్న వయస్సులోనే నాయకత్వాన్ని ఎదిగించేందుకు జూనియర్ కౌన్సిల్‌కు కూడ ప్రాధాన్యత ఇవ్వబడింది. మ్యానేజింగ్ డైరెక్టర్ శ్రీ అనుదీప్ సౌగాని నిజాయితీ, పట్టుదలతో మార్గనిర్దేశకులుగా మారాలని విద్యార్థులను ప్రేరేపించారు. అకాడెమిక్ అడ్వైజర్ శ్రీమతి శాలిని విద్యా ప్రావీణ్యం కలిగిన విద్యార్థులకు బ్యాడ్జ్‌లు అలంకరించారు. ప్రిన్సిపాల్ విద్యార్థులను ధైర్యంగా, మనోభావాలతో, నిబద్ధతతో ముందుకు నడిపించమని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ బృంద సమన్వయం, బాధ్యతపై దృష్టిపెట్టారు. బోధనా, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఈ వేడుకను హృదయపూర్వకంగా అభినందించారు. ఇది సంప్రదాయాన్ని, నియమశీలతను, ఆధునిక విద్యా విలువలను సమపాళ్లలో సమన్వయపరిచిన అపూర్వ వేడుకగా నిలిచింది. ఈ ఇన్వెస్టిచర్ కార్యక్రమం, ప్రతి విద్యార్థిని నైతికతతో కూడిన, బాధ్యతగల, క్రియాశీల నాయకుడిగా తీర్చిదిద్దాలనే అద్విత దృక్పథానికి ప్రతిబింబంగా నిలిచింది.

# రక్తదానం మహాదానం

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 23**



మార్వాడి యువ మంచు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖ వారి సహకారంతో బెల్లంపల్లి మహేశ్వరి భవన్లో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా రక్తదానం శిబిరం నిర్వాహకులు మాట్లాడుతూ రక్తదానం మహాదానమని అన్ని దానాలలో కెల్ల రక్తదానం గొప్పదనం అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరంలో 52 మంది రక్తదానం చేశారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినవ సంతోష్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు బ్లడ్ క్యాంప్ ఇంచార్జ్ లు అభినవ సంతోష్ కుమార్ సురభి శరత్ కుమార్ బ్లడ్ బ్యాంక్ సీనియర్ సూపర్వైజర్ మాధవి పిఆర్ఓ రాజేష్ టెక్నీషియన్ రాజ్ కుమార్ ఏఎన్ఎం రజిత సిబ్బంది రజిత హరీష్ మార్వాడి యువ మంచు బ్లడ్ క్యాంప్స్ చైర్మన్ అఖిల్ జవర్ బ్లడ్ క్యాంప్స్ కన్వీనర్ రాజేందర్ లహోటి యువ మంచు అధ్యక్షులు కృష్ణ కాంత్ సోనీ కార్యదర్శి బాల ప్రసాద్ మారు కోశాధికారి కమల్ లహోటి ఆర్యవైశ్య యువన సంఘం అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్ కార్యదర్శి బాల సంతోష్ కోశాధికారులు బాల ప్రశాంత్ నల్మాస్ సంతోష్ తో పాటు ఆర్యవైశ్య సంఘం యువసేన సభ్యులు పాల్గొన్నారు



## అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

**(ప్రజా తీర్పు ప్రతినిధిజమ్మికుంట /హుజురాబాద్ ):జూన్: 23: సోమవారం**

ప్రభుత్వ పాఠశాలలోఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్చిన రిటైర్డ్ ప్రభుత్వ, ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ... హుజురాబాద్ పట్టణంలోని తన నివాసంలో సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు, సమాజంలో ఉన్న వివక్ష, అణిచివేతలు, అసమానతలు రూపు మాపాలని కోరుకున్న మహోన్నతమైన వ్యక్తి అని శంకరయ్య స్నేహితులు, గ్రామస్థులు తెలిపారు. శంకరయ్య మల్యాల, బోయినపల్లి, గోపాల్ పూర్, మంథని, జమ్మికుంట, లక్కారం ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేసిన సమయంలో ఎంతో మంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారు. పూర్వ విద్యార్థులలో ఎంతో మందిని ప్రస్తుతం పోలీసులను, ఫిజికల్ డైరెక్టర్లను తయారు చేశారు శంకరయ్య మృతి తెలుసుకున్న పూర్వ విద్యార్థులు, మిత్రులు, సన్నిహితులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురైయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్తులు, మిత్రులు, పూర్వ విద్యార్థులు కోరుకున్నట్లు తెలిపారు.

## సిరిసిల్ల కు చెందిన వ్యక్తికి జైలు శిక్ష

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, జూన్ 23**

వ్యక్తి పై దాడి కేసులో ఒక వ్యక్తికి 4 నెలల 23 రోజుల జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల సీఐ కె .కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.?వివరాల మేరకు...సిరిసిల్ల పట్టణం లోని అంబేద్కర్ నగర్ కు చెందిన నక్క భార్గవ్ అను అతను మున్సిపల్ ఆఫీసు నందు సూపర్ గా పనిచేస్తూ జీవిస్తాడు.తేదీ. 03.01.2025 రోజున సాయంత్రం గాంధీ చౌరస్తా వద్ద గల మార్కెట్లోకి వెళ్లి కూరగాయలు తీసుకుని ఇంటికి తిరిగి వెళుతుండగా అట్లా శివ పోచమ్మ వీధి సిరిసిల్ల అతను పాత గొడవలు మనసులో పెట్టుకొని నన్ను చేతులతో కొట్టగా నేను పట్టించుకోకుండా వస్తుండగా అతడు ప్రక్కన గల బండ తీసుకుని నన్ను కొట్టగా నాకు తలకు రక్త గాయాలు అయ్యాయి. పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యగా ఎస్ ఐ సిహెచ్ శ్రీకాంత్ అడ్డగట్ల శివ మీద కేసు నమోదు చేసినారు.కోర్టు మానిటరింగ్ ఎస్ ఐ శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ నరేష్ కోర్టులో నలుగురు (4)సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుమల సందీప్ వాదించారు.సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎ.ప్రవీణ్ నేరం రుజువు కావడంతో నింధితుడైన అడ్డగట్ల శివకి 4 నెలల 23 రోజులు శిక్ష విధించినట్లు సిరిసిల్ల సీఐ కె.కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# గంజాయి రహిత సమాజ నిర్మాణమే మనందరి లక్ష్యం కావాలి: మంచిర్యాల డీసీపీ శ్రీ ఏ. భాస్కర్, ఐపీఎస్

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 23**



మంచిర్యాల జిల్లా మందమర్రి యువత, ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మంచిర్యాల జిల్లా (డీసీపీ) ఏ. భాస్కర్, ఐపీఎస్ గారు పిలుపునిచ్చారు. యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో డీసీపీ గారు మాట్లాడుతూ, "విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది. ఈ సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారమయమవుతుంది .ఇది కేవలం మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుంది. పోలీసులు మీ శ్రేయోభిలాషులు. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనది, ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది. కాబట్టి, మీరంతా చైతన్యవంతులై, మీ స్నేహితులను కూడా ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలి అని హితవు పలికారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా, గంజాయి దుష్ప్రభావాలను కళ్ళకు కట్టినట్లు చూపే దృశ్యరూపక వీడియోలను ప్రదర్శించి, వారిలో బలమైన అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక చైతన్యం: అంతకుముందు, డీసీపీ గారు ఇతర ఉన్నతాధికారులతో కలిసి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు, విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని, ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని డీసీపీ గారు తెలిపారు. ప్రజల చైతన్యం, సహకారంతోనే గంజాయిని పూర్తిగా నిర్మూ లించగలమని, తద్వారా నేరరహిత సమాజాన్ని స్థాపిం చగలమని ఆయన గట్టిగా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో బెల్లంపల్లి ఏసీపీ శ్రీ రవికుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శశిధర్ రెడ్డి, మందమర్రి తహసిల్దార్ శ్రీ సతీష్ కుమార్, మందమర్రి ఎంపీడీవో, కస్తూర్బా స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్, కస్తూర్బా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, మందమర్రి ఎస్సై శ్రీ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## క్యాబినెట్ మంత్రి తుమ్మలతో కాంగ్రెస్ నేత ప్రణవ్ భేటీ

### ఇరువురి మధ్య హుజురాబాద్ రాజకీయాలపై చర్చ

**ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి... కరీంనగర్ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న తుమ్మల నాగేశ్వరరావును ఈరోజు కరీంనగర్ లో... హుజురాబాద్ నియోజకవర్గం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మధ్య హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట వీణవంక హుజురాబాద్ చల్లూరు వీణవంక ఇల్లంతకుంట కమలాపూర్ తదితర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతుల గురించి వారి మధ్య చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఏడాదిన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీరు కచ్చితంగా గెలుస్తారని పార్టీ అంచనావేసిందని... సమయాభావం లేకపోవడం... ఇతరత్రా కొన్ని కారణాలవల్ల విజయం చివరి అంచుల దాకా వచ్చి చేజారిపోయినప్పటికీ బాధపడవలసిన అవసరం లేదని... ప్రస్తుత పరిస్థితులను గమనించినట్లయితే... మీ నాయకత్వ తీరును పరిశీలించినట్లయితే వచ్చే ఎన్నికలలో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అనిపిస్తుందని మంత్రి తుమ్మల సందర్భంగా వ్యాఖ్యనిచ్చినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని... ఎన్నికలలో ఇచ్చిన ప్రధానమైన హామీలలో ఒక్కొక్కటిని అమలు చేసుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగిపోతున్నట్టు ప్రజలకు విడమర్చి చెప్పినప్పుడే వచ్చే ఎన్నికలలో ఫలితాలు అనుకూలంగా ఉంటాయని తుమ్మల ఈ సందర్భంగా ప్రణవ్ బాబుకు గుర్తు చేశారు. ఎన్నికలకు మరో మూడు సంవత్సరాల సమయమే ఉన్నందున ప్రతిక్షణం విలువైనదిగా భావించి పనిచేస్తూ ముందుకు సాగాలని... కార్యకర్తలను సైతం ఉత్సాహపరుస్తూ ఎప్పటికప్పుడు వారిని ప్రోత్సహించాలని ప్రణవ్ కు సూచించారు. స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నందున కచ్చితంగా ఎన్నికలలో గ్రామాలను మండలాలను కైవసం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని... స్థానిక సంస్థలలో పార్టీ మంచి మెజారిటీ సాధించినప్పుడు ఆ తర్వాత జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించడం సులభతరం అవుతుందని మంత్రి నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఏదో ఒక సమయంలో హుజరాబాద్ ప్రాంతానికి రావాలని యువ నేత ప్రణవ్ బాబు కోరగా... వీలు చూసుకుని తప్పకుండా హైదరాబాదు నియోజకవర్గంలో పర్యటిస్తారని ఈ సందర్భంగా మంత్రి ప్రణవుకు హామీ ఇచ్చిన పార్టీ వర్గాలు తెలిపాయి.



## నర్సంపేట డివిజన్ లో అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేయాలి

### ఏ.ఐ.ఎఫ్.డీ.ఎస్ , ఏ.ఐ.ఎస్.బి విద్యార్థి సంఘాలు

**నర్సంపేట జూన్ 23 ప్రజా తీర్పు:**

నర్సంపేట పట్టణంలో ఓంకార్ భవన్ లో వామపక్ష విద్యార్థి సంఘాలు ఏ.ఐ.ఎఫ్.డీ.ఎస్ ఏ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గడ్డం నాగార్జున లు మాట్లాడుతూ నర్సంపేట పట్టణ కేంద్రంలోని 25 ప్రైవేటు పాఠశాలలకు పర్మిషన్ ఉంటే , అనధికారికంగా 14 ప్రైవేట్ పాఠశాలలు అందులో ముఖ్యంగా గీతాంజలి స్కూల్, డఫోడిల్స్ హై స్కూల్,విజ్డమ్ హై స్కూల్,మదర్స్ లాండ్ హై స్కూల్ , కేఎస్ఆర్ శ్రీఅభ్యాస్ హై స్కూల్,ఎస్.పి.ఎస్ హై స్కూల్ తదితరుల స్కూలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు,నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టా రాజ్యాంగ వివరిస్తున్న కూడా స్థానికంగా ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారులు చూసి చూడకుండా వదిలేయడం సిగ్గుచేటని వారు అన్నారు,నర్సంపేట పట్టణంలో అనధికారికంగా నడపబడుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై స్థానిక ఎం.ఈ.ఓ లు విచారణ జరిపించి తక్షణమే వాటిని మూసివేసి,శాఖను తప్పుదోవ పట్టిస్తున్న ఆ స్కూల్ యాజమాన్యాలపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్.డి .ఎస్. రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి , ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్. రోహిత్ ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు,పోలబోయిన రాజు, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతీ గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు KLR

- మహేశ్వరం నియోజకవర్గంలో 48 క్లాస్టర్లకు 480 ఇన్చార్జులు నియామకం.

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)**

గ్రామీణ స్థాయిలో పని చేసే కార్యకర్తలు, నాయకులకు ఎప్పుడూ గౌరవం ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం అబ్జర్వర్ ధారాసింగ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో 48 క్లాస్టర్లల్లో 480మంది ఇన్చార్జిలు, బూత్ స్థాయిలో పదిమంది కో-ఆర్డినేటర్స్ ను కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ఇన్చార్జిలు, కో-ఆర్డినేటర్స్ వ్యవస్థలు దోహదపడతాయని అన్నారు. ప్రతీబూత్, గ్రామం, డివిజన్, వార్డుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమాన్ని ప్రతీ గడపకు తీసుకెళ్లాలని ధారాసింగ్ అన్నారు. పార్టీ కో- ఆర్డినేటర్స్, ఇన్చార్జులకు ఈ సందర్భంగా కేఎల్ఆర్ గారి కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# “ఇందిరమ్మ” రాజ్యంలో పథకాలన్నీ మహిళా మణులకే

- వేగంగా పూర్తి కావస్తున్న రైతు భరోసా నిధుల పంపిణీ
- పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్న సీఎం రిలీఫ్ ఫండ్
- ప్రణవ్ చేతుల మీదుగా సుమారు 76 లక్షల చెక్కుల పంపిణీ
- నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన లబ్ధిదారులు

**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**



తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల స్వల్ప వ్యవధిలోనే ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను విజయవంతంగా అమలు చేస్తున్నదని... రాష్ట్రం ఆర్థికంగా దివాలా స్థితిలో ఉన్నప్పటికీ పథకాల అమలు కోసం ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ వాటిని దశల వారిగా అమలు చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలిసిందేనని... ఇందిరమ్మ రాజ్యంలో పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని మహిళలందరికీ సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అందజేస్తున్నదని... మహిళా మణులకే అన్ని స్కీములలో ప్రాధాన్యతను కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు వెల్లడించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలు అధికారంలో కొనసాగిన టిఆర్ఎస్ పాలనలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేదలు వివిధ రకాల జబ్బులతో అనారోగ్యానికి గురైతే ప్రభుత్వం తన వంతుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి (సీఎం రిలీఫ్ ఫండ్) అందించే ప్రక్రియ సాఫీగా కొనసాగలేదని... ఈ విషయంలో టిఆర్ఎస్ పాలకులు పెద్దగా శ్రద్ధ చూపలేదని ప్రణవ్ గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఇల్లంతకుంట జమ్మికుంట వీణవంక చల్లూరు వావిలాల కమలాపూర్ హుజురాబాద్ తదితర నియోజకవర్గాలకు చెందిన 198 మంది నిరుపేదలు అనారోగ్యానికి గురై ఆస్పత్రులలో చికిత్స పొందుతూ తమను ఆర్థికంగా ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తి మేరకు ప్రణవ్ బాబు సుమారుగా 76 లక్షల 67 వేల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరు చేయించారు. ఇంత పెద్ద మొత్తంలో మంజూరు చేసిన నిధులను హుజురాబాద్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నలుమూలల నుండి విచ్చేసిన 198 మంది లబ్ధిదారులకు పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఒక్కొక్కరికి తన చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులతోపాటు జమ్మికుంట వీణవంక ఇల్లంతకుంట కమలాపూర్ హుజురాబాద్ చల్లూరు వావిలాల తదితర ప్రాంతాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా మణులు సీనియర్ నాయకులు భారీగా తరలి రావడంతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా లబ్ధిదారులను... పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిందని... ఇలాంటి పరిస్థితులలో తమ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత ఒకవైపు అభివృద్ధిని కొనసాగించడానికి.. మరోవైపు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఆర్థిక పరిస్థితులు అడుగడుగునా అడ్డుపడుతున్న ను... ఆదాయాన్ని... రాబడిని ప్రతిక్షణం బ్యాలెన్స్ చేసుకుంటూ సంక్షేమ పథకాలను ఆటంకం లేకుండా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే మహిళలందరికీ ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్ పాస్ సౌకర్యం అమలు చేసిన ఘనత తమదేనని... మొన్నటి ఉగాది నుండి రాష్ట్రంలోని అర్హులైన తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం దేశంలో తమదేనని... హామీ ఇచ్చిన ప్రకారం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని... తెల్ల రేషన్ కార్డుల కోసం పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న నిరుపేదల బాధలను అర్థం చేసుకొని తమ ప్రభుత్వం అర్హులైన వారందరికీ అందజేయడం జరిగిందని ప్రణవ్ గుర్తు చేశారు. తెలంగాణలో సొంత ఇల్లు లేని వారంటూ ఉండకూడదనే ఉద్దేశంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇస్తామని ప్రకటించిన విధంగా ఈ సంవత్సరం ప్రతి నియోజకవర్గానికి 3500 గృహాలను మంజూరు చేయడం జరిగిందని... లబ్ధిదారులు ముగ్గులు పోసుకొని పనులు కూడా ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం గృహాలు రానివారికి రెండు మూడు నెలల తర్వాత మరో జాబితాలో వారికి అవకాశం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేవలం 18 నెలల స్వల్ప వ్యవధిలోనే తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ముఖ్యమైన హామీలలో ఇప్పటికే నాలుగు ఐదు ప్రధానమైన హామీలను నెరవేర్చడం జరిగిందని... మిగతా హామీలను త్వరలోనే అమలు చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ప్రణవ్ తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి విషయాలను గోప్యంగా ఉంచడం లేదని... ప్రతిరోజు... ప్రతివారం... ప్రతి నెల రాష్ట్రానికి వస్తున్న ఆదాయం... చేస్తున్న ఖర్చుల గురించి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి తెలియజేస్తున్నారని... ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని... ఖర్చులను తగ్గించుకొని సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం సాఫీగా కొనసాగుతున్నదని... నిన్నటి వరకు 9 ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న వారందరికీ డబ్బులు పంపిణీ జరిగిందని... అర్హులైన రైతన్నలందరికీ ఈ సహాయం అందించే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు... నాయకులు... మహిళా ప్రతినిధులు.. పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రైతు వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి:

**ఖానాపురం జూన్ 23( ప్రజాతీర్పు)**

మండలంలోని అశోక్ నగర్,జాలుబంధం తుంగబంధం,ొవెన్యూ గ్రామాలలో భూములు ఉన్న ఈ గ్రామంలో నివాసం ఉన్నటువంటి రైతులందరూ కేంద్ర ప్రభుత్వం వారు చేపట్టిన.. “రైతు రిజిస్ట్రేషన్”. ఖచ్చితముగా, ప్రతీ రైతు చేసుకోవాలి.నమోదు అయిన తర్వాత ప్రతీ రైతుకి ఒక విశిష్ట సంఖ్య/ యునిక్ ఐడి నెంబర్ వస్తుంది.”రైతు రిజిస్ట్రేషన్” లేకపోతే/కాకపోతే, ఆ ఐడి నెంబర్ రాకపోతే, ఈ వానాకాలం 2025 నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేస్తున్న/చేయబోవు పీ.ఏం. కిసాన్, బ్యాంకులో పంట రుణాలు ( కొత్తవి/ రెన్యువల్) , పంట బీమా/ పంట ఇన్సూరెన్స్ తదితర పథకాల ఫలాలు వర్తించవు.ఈ విషయాన్ని రైతులు గమనించి ఈ సదవకాశాన్ని ఖచ్చితముగా వినియోగించుకోగలరని విజ్ఞప్తి. మంగళ వారం 24.06.2025 నాడు ఉదయం 9.00 గంటలకు...స్థానిక అశోక్ నగర్ ,రైతు వేదికకు రైతు సోదరులు తమ యొక్క 1.ఆధార్ కార్డు జిరాక్స్ లేదా ఒరిజినల్ 2.కొత్త ఆకుపచ్చ రెవిన్యూ పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్ లేదా ఒరిజినల్ 3.ఆధార్కు లింక్ అయినటువంటి సెల్ (ఓ టీ పీ వస్తుంది.వెంటనే చూసి చెప్పాలి కాబట్టి) తీసుకొని రాగలరని విజ్ఞప్తి. అతి త్వరలో ఈ రైతు రిజిస్ట్రేషన్ చివరి తేది ముగుస్తున్నందున,ైతులు అత్యంత త్వరగా స్పందించి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోగలరని వ్యవసాయ శాఖ వారు తెలిపారు.



## దేశ సమైక్యత, సమగ్రత కోసం పోరాటం చేసిన మహోన్నత దేశ భక్తుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జి - శ్రీరాములు అందెల

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి మరియు రామిడి వీర కర్ణ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈరోజు శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు మరియు రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారి ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు మరియు అల్మాస్గూడ శివాజీ చౌక్ యందు నిర్వహించినటువంటి దేశీయ చెట్ల మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు గారు హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మహిళా మోర్చా నాయకురాలు, వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రెండు దొంగతనాల కేసులలో నిందుతునికి కఠిన కారాగార జైలు శిక్ష

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, జూన్ 23**

రెండు దొంగతనం కేసులలో నిందుతునికి ఒక కేసులో 5 నెలల 14 రోజుల కఠిన కారాగార జైలు శిక్ష మరియు ఇంకో కేసులో 3 నెలల 14 రోజుల కఠిన కారాగార జైలు శిక్ష విదిస్తూ రాజన్న సిరిసిల్ల సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ఏ . ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు కే. కృష్ణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిరిసిల్ల ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతు 09/ 01/2025 రోజున బండిని గాంధీనగర్ హనుమాన్ టెంపుల్ దగ్గర పార్క్ చేసి నేను ఎలక్ట్రికల్ వర్క్ చేసుకుంటు ఒకటి గంటల సమయం కి వచ్చి చూసేసరికి నా బండి కనబడలేదు ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించినారు.అని బల్యాల నగర్ కు చెందిన బాల్యాల వినయ్ అను అతను సిరిసిల్ల పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినాడు. ఎస్ఐ ఎస్ మల్లేశం కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడు ఆయన దుర్మెట్ల నరేష్( 27) ఇల్లంతకుంటకు చెందిన మనం అతనిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.విచారణ అనంతరం విచారణ అధికారి ఎస్ మల్లేశం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా తేదీ 8 /10 /2014 రోజున మధ్యాహ్నం 3 గంటలకు నా యొక్క బండి యాక్టివా హోండా ఎరుపు రంగు టీఎస్ జీరో టు ఈజి 6847 అను దానిని మా దుకాణం దగ్గర పార్క్ చేసి దుకాణం లోపలికి వెళ్లి మరల ఇంటికి వెళ్దామని సాయంత్రం 6 గంటలకు చూసేసరికి నా యొక్క బండి కనబడలేదు నా బండిని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినారని,దాని విలువ అందాల 20వేల వరకు ఉంటుందని దేవనపల్లి విష్ణు ప్రసాద్ నెహ్రూ నగర్ సిరిసిల్ల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ ఐ పి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి నిందితుడైన దుర్మెట్ల నరేష్ రివార్డ్ కు తరలించి అనంతరం కోర్టులో సార్ సీటు దాఖలు చేసినాడు అనంతరం సి ఎం ఎస్ ఆర్.ఎస్. ఐ. శ్రావణ్ సార్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టినారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుముల సందీప్ వాదించగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ఏ.ప్రవీణ్ నేరస్తుడు అయిన దుర్మెట్ల నరేష్ ఒక కేసులో 5 నెలల 14 రోజుల కఠిన కారాగార జైలు శిక్ష, ఇంకో కేసులో 3 నెలల 14 రోజుల కఠిన కారాగార జైలు శిక్ష విధించినట్లు తీర్పు వెల్లడించినారు అని పట్టణ సీఐ కే కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## అర్హులైన పేదవారికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు

### నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్

**నర్సంపేట జూన్ 23 ప్రజా తీర్పు:**

నెక్కొండ పట్టణం బీసీ కాలనీలో మహమ్మద్ షహానా అబ్దుల్ రహీం, అప్నా బజార్ లోని పెండ్యాల లక్ష్మీరాజు, రాజీవ్ నగర్ లోని దుంద్ర మంగా, గుంటూరు బుజ్జి ల కు 5లక్షల రూపాయలతో కట్టిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదవారి సొంత ఇంటి నిర్మాణం కలను నిజం చేస్తూ 5 లక్షల రూపాయలతో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని, చాలా సంవత్సరాల నుంచి ఇండ్లు లేని వారు సొంత ఇల్లు కట్టుకోవడం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని,అలాంటి వారి ఆకాంక్షను తీరుస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి దశలో ముందుకు పోతున్నదని,రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో నెక్కొండ గ్రామపంచాయతీ ఈవో సదానందం,శ్రీ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కుసుమ చేన్నకేశవులు, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోలిశెట్టి భాను ప్రకాష్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, రామారపు శిరీష రాము, గంధం సుజాత రాజు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్,మహమ్మద్ అన్వర్, కక్కెర్ల నాగయ్య,నేతుల సారంగపాణి యాదవ్,నెక్కొండ పట్టణ మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ పాషా,కీర్తి వెంకటేశ్వర్లు,వడ్డారి కుమారస్వామి,ఎండి అబ్దుల్ రహీం,తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజిగిరి సర్కిల్ పరధిలో వర్షాకాల ముందస్తు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**

సోమవారము మల్కాజిగిరి 141 గౌతంనగర్ డివిజన్లో రాజా శ్రీనివాస నగర్ కాలనీ యందు వర్షాకాల ముందస్తు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించుట జరిగిందది. కార్యక్రమంలో 141 డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించినారు, జ్యోతి నగర్ నుండి వచ్చు మొరుగునీటి కాలువ పరివాహక ప్రాంతంను వెంట చెత్తాచెదారం మట్టి కుప్పలు ఇసుకమేటలు ప్లాస్టిక్ తదితరులు పెద్దనాలయందు వెళ్లకుండా ముందస్తుగానే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి తొలగించుట జరిగినది అందుకు డివిజన్ ప్రజలు రోడ్లపైన మురుగునీటి కాలువలలో పెద్దనాళాలు ప్లాస్టిక్ సంబంధించిన చెత్తాచెదారము వేయొద్దని ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాలని కోరినారు విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాలు రోడ్లపైన చెత్త వేసినచో అవి వర్షానికి నాలా లోకి వెళుతాయని పైనుండి వచ్చే వరదకు కింది ప్రాంతాలు మొత్తము జలమయం అవుతాయని ప్రజలు ఇబ్బందులు పడతారని దయచేసి వార్డు ప్రజలను కోరుకునేది ప్రతి ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసినారు కార్యక్రమంలో ప్రధాన రహదారి బవార్చి హొటల్ నుండి పవన్ మోటార్స్ తదితర ప్రాంతాలలో కార్యక్రమాలు చేపట్టి నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పారిశుధ్యం మెరుగుపడుతుందని అందుకు కమిషనర్ జిహెచ్ఎంసి ఆర్ వి కర్ణన్ డిప్యూటీ కమిషనర్ జి రాజు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు మరియు ఇటువంటి కార్యక్రమాలు ఇంకా కొన్ని రోజులు కొనసాగిస్తే వార్డ్ సంపూర్ణతో పారిశుధ్యం తో ఉంటుందని భయంకరమైన అంటువ్యాధులు ప్రభలవని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని అందుకు ఏ కార్యక్రమం ఇంకా కొనసాగించాలని వారిని కోరినాను. కార్యక్రమంలో శ్రీమతి మేకల సునీత యాదవ్ కార్పొరేటర్ 141 మరియు మేకల రాము యాదవ్ టిఆర్ఎస్ నాయకులు , చింత శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్ జి నర్సింగ్ రావు అలీ నవాజ్ చిట్టిబాబు ప్రభాకర్ స్వప్న భాగ్యరేఖ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెడింగ్లేలో పంత్ 'డబుల్ టన్'.. తొలి భారతీయుడిగా రికార్డు..!..!

హెడింగ్లే టెస్టులో భారత క్రికెటర్లు సెంచరీల పండుగ చేసుకుంటున్నారు. ఇంగ్లండ్ బౌలర్లను సునాయసంగా ఎదుర్కొంటూ కేఎల్ రాహుల్ వంద కొట్టగా.. వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ (100 నాటౌట్) సైతం మూడంకెల స్కోర్ అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో సూపర్ సెంచరీ బాదిన పంత్.. రెండో ఇన్నింగ్స్‌లోనే శతకం బాదేశాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఈ ఫీట్ సాధించడం అతడికి ఇదే ప్రథమం. ఇంగ్లండ్‌పై ఒకే టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లో వంద కొట్టిన భారతీయుడిగా పంత్ రికార్డు సృష్టించాడు. మొత్తంగా ఈ ఘనతకు చేరువైన ఏడో ఇండియన్ క్రికెటర్‌గా రికార్డుపుటల్లో నిలిచాడీ హిట్టర్.

# గ్రామ గ్రామాన ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలి

- గొల్లూరు గ్రామంలో మాదిగల చైతన్య సమావేశం
- ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**



మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల%శీ


%గోల్లూరు గ్రామం మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం గోల్లూరు గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ సభ అధ్యక్షత వహించగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటువంటి లక్ష్యాలు అనగా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్ వికలాంగుల పెన్షన్స్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ ని కొనియాడారు మాదిగలనే చెప్పుకోవడానికే ఆలోచించినా జాతిని దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ వరించడం జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియజేసిందని , మందకృష్ణ మాదిగ గారితో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని కొనియాడారు..... భవిష్యత్తులో జాతి నాయకుడు తీసుకున్న నిర్ణయాలను తూచా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువను తెలుసుకుని ఎమ్మార్పీఎస్ లో భాగస్తులు అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదేవిధంగా ముందు కు సాగాలని మన నాయకుడి ఆలోచనని అనుసరిస్తూ జాతిని ముందు ఉంచేలాగా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది ఎమ్మార్పీఎస్ గోల్లూరు గ్రామ కమిటీ అధ్యక్షులు :: పెంద్యాల మల్లేష్ మాదిగ ఉపాధ్యక్షులు :: దామెర్లపల్లి ప్రభాకర్ మాదిగ ప్రధాన కార్యదర్శి :: నందిపెల్లి నరసింహ మాదిగ కార్యదర్శి :: మంద రాజు మాదిగ కోశాధికారి ::మందల లక్ష్మయ్య మాదిగ సలహాదారులు :: అబ్బేసి ఆనందం మాదిగ మహేష్ మాదిగ పి బాలరాజు మాదిగ వినయ్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థి గ్రామ కమిటీ అధ్యక్షులు:: మంద విష్ణు మాదిగ ఉపాధ్యక్షులు :: మంద కార్తిక్ మాదిగ ప్రధాన కార్యదర్శి :: పెంద్యాల సంపత్ మాదిగ యువసేన అధ్యక్షులు :: నాగారం వంశీ మాదిగఉపాధ్యక్షులు:: పెంద్యాల గౌతం మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద మధు మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షులు :: మంద వినయ్ మాదిగ ఉపాధ్యక్షులు :: నందిపెల్లి బాలరాజు మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద మల్లేష్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఎం ఈ ఎఫ్ ) అధ్యక్షులు :: మంద ఆనంద్ మాదిగ ఉపాధ్యక్షులు :: మంద పాండు మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద కుమార్ మాదిగ ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా కో- ఇన్చార్జి చెడిపల్లి రఘువరన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావు గల్ల బాబు మాదిగ మాదిగ యువకులు కుల పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు..రాగల్ల ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి చెడిపెల్లి రఘువరన్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిరంగారెడ్డి జిల్లా సి ఓ - ఇంచార్జ్

# 'ఇన్స్పైర్ అవార్డ్స్ - మానక్' పోస్టర్ ఆవిష్కరణ

పాఠశాల స్థాయి విద్యార్థుల మేధస్సు పదును పెట్టడానికి, వారిలోని వినూత్న ఆలోచనలు బహిర్గతం చేసి నూతన ఆవిష్కరణలు కనిపెట్టడానికి, సమాజంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించడానికి ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ ఒక వేదికగా పనిచేస్తోంది, జిల్లా లోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 6వ తరగతి నుండి 12 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులనుండి ఇన్స్పైర్ అవార్డుల కొరకు నామినేషన్ల స్వీకరణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్ గారు,జిల్లా విద్యాధికారి శ్రీ కె రాము గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి గారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, రెసిడెన్షియల్



పాఠశాలలు, మోడల్ పాఠశాలలు,ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి పాఠశాల నుంచి 5 ప్రాజెక్టులు రూపొందించాలన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థులను ప్రోత్సహిం చాలన్నారు. 6వతరగతి నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొనాలన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయుల సహకారం తో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాడానికి విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్ , జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ లు పాల్గొన్నారు.





## 'నవ్విస్తూనే ఏడిపించింది.. చప్పట్లు కొట్టేలా చేసింది'.. ఆ స్టార్ హీరో సినిమాను మెచ్చుకున్న మహేష్ బాబు

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు సిల్వర్ స్క్రీన్ పై కనిపించి దాదాపు ఏడాది దాటిపోయింది. చివరిగా 2024 సంక్రాంతికి గుంటూరు కారం సినిమాతో మన ముందుకు వచ్చాడు మహేష్. ఆ తర్వాత దర్శక ధీరుడు రాజమౌళితో జత కట్టాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుపుకొంటోంది. పాన్ వరల్డ్ సబ్జెక్టుతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంకా చోప్రా హీరోయిన్ గా నటిస్తోంది. ఫారెస్ట్ అడ్వెంచర్ థ్రిల్లర్ నేపథ్యంలో సుమారు రూ. 1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కనుందని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ లోనే బిజీగా ఉంటున్నాడు మహేష్. ఈ సంగతి పక్కన పెడితే ఈ మధ్యన మహేష్ ఇతరుల సినిమాలను బాగా చూస్తున్నాడు. ఆ తర్వాత సోషల్ మీడియా ద్వారా సినిమాలపై తన అభిప్రాయాలను వెల్లడిస్తున్నాడు. అలా తాజాగా రిలీజైన ఒక స్టార్ హీరో సినిమాపై ప్రశంసలు కురిపించాడు మహేష్. ఈ సినిమా నవ్విస్తూనే ఏడిపించింది.. చప్పట్లు కొట్టేలా చేసిందంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడీ సూపర్ స్టార్ . ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. ఇంతకీ మహేష్ బాబు మెచ్చిన ఆ మూవీ ఏంటో తెలుసా? ఆమిర్ ఖాన్ నటించిన సితారే జమీన్ పర్. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'సితారే జమీన్ పర్' సూపర్ హిట్ టాక్ తో దూసుకెళుతోంది. గతంలో వచ్చిన తారే జమీన్ పర్ కు ఇది సీక్వెల్ గా తెరకెక్కింంది. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరూ ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. రాజ్యసభ ఎంపీ సుధామూర్తి, బాలీవుడ్ హీరో షారుక్‌ఖాన్, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెండూల్కర్ తదితర సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు ఆమిర్ సినిమాపై ప్రశంసలు కురిపించారు.

## హిట్ ఫార్ములా రిపీట్ చేస్తున్న అనుష్క శెట్టి

అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో క్రిష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ఘాటీ. వరుస ఫ్లాప్‌లతో కష్టాల్లో ఉన్న అనుష్క అప్ కమింగ్ మూవీ ఘాటీ మీద చాలా ఆశలు పెట్టుకున్నారు. అందుకే ఆ మూవీ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా గతంలో లేడీ ఓరియంటెడ్ సినిమాల విషయంలో సూపర్ హిట్ అయిన ఫార్ములాను రిపీట్ చేస్తున్నారు స్వీటీ. అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో క్రిష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ఘాటీ. ఇప్పటి వరకు రిలీజ్ అయిన ప్రమోషన్ కంటెంట్‌లో ఎక్కువగా యాక్షన్, వయలెన్స్‌కు సంబంధించిన అప్‌డేట్స్ ఇచ్చారు మేకర్స్. దీంతో ఈ సినిమా మొత్తం అదే టోన్‌లో ఉంటుందన్న నిర్ణయానికి వచ్చేశారు ఆడియన్స్. లేటెస్ట్ అప్‌డేట్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేసింది. ఘాటీ మూవీ నుంచి ఓ జాతార నేపథ్యంలో వచ్చే డ్యూయట్ సాంగ్‌ను రివీల్ చేశారు మేకర్స్. ఈ సాంగ్‌తో సినిమాలో హీరో హీరోయిన్ లవ్ ట్రాక్‌కు కూడా ఇంపార్టెన్స్ ఉంటుందన్న క్లారిటీ ఇచ్చింది యూనిట్. గతంలో సూపర్ హిట్ అయిన భాగమతి విషయంలోనూ ఇదే ఫార్ములాను ఫాలో అయ్యారు అనుష్క, ఆ సినిమాలో భగ భగ భగ భాగమతి అంటూ అందరినీ భయపెట్టిన అనుష్క, మందార మందార సాంగ్‌లో రొమాంటిక్ యాంగిల్ కూడా చూపించారు. ఇప్పుడు ఘాటీ విషయంలోనూ ఈ ఫార్ములా సక్సెస్ ఇస్తుందన్న నమ్మకంతో ఉన్నారు స్వీటీ.



## 'జన నాయగన్' విజయ్ చివరి సినిమానా? ఫుల్ క్లారిటీ ఇచ్చేసిన హీరోయిన్ మమిత

షూటింగ్ నుంచి విరామం దొరికిన సమయంలో మమిత విజయ్‌ని తన తదుపరి సినిమా ప్రాజెక్టుల గురించి అడిగింది. అయితే దీనికి విజయ్ నుంచి స్పష్టమైన సమాధానం రాలేదని మమిత పేర్కొంది. "జన నాయగన్' షూటింగ్ సమయంలో ఇదే మీ చివరి సినిమానా అని విజయ్‌ను అడిగా. 'ఆ విషయం ఇప్పుడే చెప్పలేను. అది 2026 ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది' అని ఆయన నాతో అన్నారు. ఈ సినిమా షూటింగ్ అంతా సరదాగా గడిచింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020